నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
బుధవారం | నవంబర్ 20, 2024 | www.navatelangana.com

బెస్ట్ అవైలబుల్ స్కీమ్..
బకాయిలు విడుదల చేయాలని వినతి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 26 వేల మంది బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రైవేటు పాఠశాలలో, చదువుతూ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థుల ఫీజుల బకాయిలు వెంటనే విడుదల చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు మాణిక్యం రాజు, ఎం కురుమయ్య డిమాండ్ చేశారు. మంగ ళవారం కలెక్టర్ కార్యాలయంలో ఏవో కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా , రాష్ట్ర మొ త్తంగా 180 కోట్లు బకాయిలు ఉన్నాయని తెలిపారు. తక్షణమే నిధులు విడు దల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద అరు ప్రైవేటు పాఠశాలలో ఎస్సీ విద్యార్థులు 723 మంది, ఎస్ టి విద్యార్థులు 500 మంది పైగా మూడు నుంచి 10వ తరగతి వరకు చదువుతున్నట్లు వెల్లడించారు. వీరికి ప్రభుత్వం నుంచి డబ్బులు రాకపోవడం వల్ల ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు పిల్లలకు వసతి భోజనాలు కూడా సరిగా పెట్టలేక తమ బాధలు వెళ్లపుచ్చుకుంటున్నారన్నారు. తల్లిదండ్రులు చెల్లించాలని ఒత్తిడీ తీసుకొచ్చే పరిస్తితి ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రూ.175 కోట్లు వెంటనే చెల్లించాలని కోరారు. కలెక్టరేట్ ఏవో శంకర్ మాట్లాడుతూ ఈ సమ స్యను కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పినట్లు తెలిపారు.

నిరుపేదలకు అండగా.. సీఎం సహాయ నిధి

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్‌నాయక్



నవతెలంగాణ - బాలానగర్

నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులు పేదలకు ఎంతో దోహద పడుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం బాలానగర్ మండలం పరిధిలోని 37 గ్రామపంచాయతీలలో 17 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల, మత భేదం లేకుండా ప్రమాదాలు జరిగితే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆసుపత్రి బిల్లులు అందించిన ఖర్చులు చూసి వెంటనే వారికి వచ్చిన చెక్కులను పంపిణీ చేశారు. పెద్ద రేవెల్లి గ్రామానికి రెండు చెక్కులు, సూరారం, నేరెళ్లపల్లి పాటు వివిధ గ్రామాలకు వచ్చిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేరలపల్లి మాజీ సర్పంచ్ ఖలీల్. పెద్ద రేవెల్లి కాంగ్రెస్ నాయకులు యాదయ్య గౌడ్. సోమ్లా నాయక్. బిలియా నాయక్ తో పాటు తదితరులు ఉన్నారు.

శివలింగాన్ని ధ్వంసం చేసిన ..
స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ - బాలానగర్

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం లోని బాలానగర్ మండల పరిధిలోని మదంపల్లి గ్రామంలో గత శనివారం రాత్రి అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు తాగిన మైకంలో శివలింగం విగ్రహాన్ని ధ్వంసం చేయడంతో రాజాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మంగళవారం వారిని అదుపులోకి తీసుకొని రిమాండ్ పంపించినట్లు తెలిపారు.జడ్చర్ల శాసనసభ్యులు అనిరుధ్‌రెడ్డి ఆదేశాల మేరకు.. మండల కాంగ్రెస్ నాయకులు సంఘటన స్థలాన్ని సందర్శించారు. ఇలాంటి సంఘటనలు ఏ గ్రామంలో జరగకుండా చూడాలని అన్నారు. ధ్వంసం అయిన విగ్రహాన్ని తొలగించి కొత్త విగ్రహాన్ని మహబూబ్‌నగర్ జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ తిరుపతి తన సొంత డబ్బులతో ఇప్పిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఇరువురిని రాజాపూర్ పోలీసులు జడ్చర్ల మున్సిపల్ ఎదుట ఎదుట హాజరు పరిచినట్లు కూడా తెలిపారు. సందర్శించిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మామిడి గుట్ట శంకర్ నాయక్, భద్రి నాయక్, బిల్లా నాయక్, నాయకులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

విద్యుత్ అంతరాయానికి..
వినియోగదారులు సహాకరించాలి

- విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ సంతోష్



నవతెలంగాణ - నవాబ్ పేట

మండల పరిధిలోని కార్కొండ సబ్‌స్టేషన్ లోని రుద్రారం ఫీడర్,లోకిరేవు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న లింగంపల్లి ఫీడర్ 09గంటల నుంచి మధ్యాహ్నం 01గంటల వరకు , అలగే ఇప్పటూరు సబ్‌స్టేషన్ లోని కారూర్ ఫీడర్ ,లోకిరేవు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న రేకుల చౌడాపూర్ ఫీడర్ లకు మధ్యాహ్నం 02గంటల నుండి సాయత్రం 06గంటల వరకు విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని ఆయా గ్రామాల వినియోగదారులు, ప్రజలు సహకరించాలని మండల ఏఈ సంతోష్ కోరారు

కొనసాగుతున్న సమగ్ర సర్వే



నవతెలంగాణ-నవాబ్‌పేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక , ఆర్థిక , రాజకీయ ఉపాధి కుల సర్వే నవాబ్ పేట మండలంలోని వివిధ గ్రామాలలో కొనసాగుతుందిప ఇంటింటి సమగ్ర సర్వే దాదాపు చివరి దశకు చేరుకుందని ఎంపీడీవో జయరాంనాయక్ తెలిపారు. మండలంలోని 42 గ్రామాల్లో 13815 కుటుంబాలకు గాను 11595 కుటుంబాలు సర్వే పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మిగతా కుటుంబాలు త్వరలో పూర్తి స్థాయిలో సర్వే చేస్తామని చెప్పారు.

ఒకటోవ పోలీస్ స్టేషన్‌లో వార్షిక సమీక్ష



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని ఒకటో పోలీస్ స్టేషన్లు మంగళవారం జోగులాంబ జోన్-7 డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, వార్షిక తనిఖీ నిర్వహించారు. తనిఖీ సమయంలో, పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసుల ప్రగతి, సిబ్బంది పనితీరు, ప్రజలతో సంబం ధాలు, శాంతి భద్రతల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. అదనంగా, సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు, శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి విషయాలపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌ల పనితీరును మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ డీ జానకి , అదనపు ఎస్పీ రాములు, అదనపు ఎస్పీ సురేష్ కుమార్, వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో గుర్తింపు సంఘాలకు..
ఎన్నికలు నిర్వహించాలి : సీఐటీయూ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేసి తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లబెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్టీసీ రీజినల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఏ ఎం(పి) అసిస్టెంట్ మేనేజర్ పర్సనల్ జయరాజు వినతి పత్రం అందజేస్తూ వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని, తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, 2019 డిసెంబర్ నెల నుంచి ఆర్టీసీ యాజమాన్యం కార్మిక సంఘాల పై విధించిన ఆంక్షలు తక్షణమే ఎత్తివేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించి, ఆర్టీసీలో కార్మిక సంఘాల భాగస్వామ్యం కల్పించాలని, సామాజిక భద్రత పథకాలైన పీఎఫ్, ఎస్ ఆర్ బీ ఎస్ , ఎస్ బీ టీ ట్రస్టులకు కార్మిక సంఘాల ప్రతినిధుల భాగస్వామ్యంతో బోర్డ్ ఆఫ్ ట్రస్టుల కు కార్మిక సంఘాల ప్రతిల భాగస్వామ్యం తో బోర్డ్ ఆఫ్ ట్రస్టీలను నియమించాలని, ప్రజాతంత్ర హక్కుల పునరుద్ధరించాలని ఆయన ఆర్టీసీ యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి బీ చంద్రకాంత్, టౌన్ కన్వీనర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని అన్నారు. ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని, ఆర్టీసీలో ప్రజాతంత్ర హక్కులను పునరుద్ధరించాలని, కార్మికులపై పని భారం, వేధింపులు ఆపి ప్రజలకు అవసరం మేరకు బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు ఆది విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



దేశాభివృద్ధికి ఎనలేని కృషి..

- రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్



నవతెలంగాణ - మహబూబ్ నగర్

భారతదేశ అభివృద్ధి కోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. మంగళవారం ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక క్లాక్ టవర్ లో గల ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానిగా తన హయాంలో రాజభరణాలు రదుదేశారని,, బ్యాంకులను జాతీయం చేసి ప్రజా సంక్షేమం కోసం విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని అన్నారు. దేశంలో పేదరిక నిర్మూలన కోసం పాటు పడ్డారని అన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. అన్నివర్గాల వారికి సమ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో సమగ్ర సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,, మార్కెట్ చైర్మన్ బెక్కరి అనిత, సీనియర్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, ఎన్పీ. వెంకటేశ్, డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు జహీర్ అఖ్తర్, సిరాజ్ ఖాద్రీ, సాయిబాబా,గులాంజహీర్,చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - బాలానగర్

భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 107వ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు మంగళవారం బాలానగర్ మండల కేంద్రంలో జరుపుకున్నారు. ఆమె చేసిన సేవలను కొని యాడారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి జ యంతి వేడుకలు జరుపుతున్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మామిడిగుట్ట శంకర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగాయి . చింతకుంట సర్పంచ్ భర్త భాస్కర్ నాయక్,సూరారం మాజీ సర్పంచ్ పాం డయ్య గౌడ్, బిలియా నాయక్, సోమ్లా నాయక్, వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - రాజాపూర్

జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు.. రాజాపూర్ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ ప్రధానమంత్రి, జాతీయ ఐక్యత ప్రతీక స్వర్గీయ (ఇందిరాగాంధీ 107వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు ఇందిరమ్మ ఆలో చనలను స్మరించుకున్నారు.గరీబీ హటావో, మహిళా శక్తీకరణ, దేశ ఐక్యత కోసం ఆమె చేసిన కృషి తరం తరానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. దేశాన్ని ప్రపంచ పటంలో గౌరవమైన స్థాయిలో నిలిపిన ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యా దవ్ , పోలేపల్లి యాదయ్య, గోవర్ధన్ రెడ్డి, జి. రమేష్, కృష్ణయ్య గౌడ్, నరహరి, శ్రీధర్ రెడ్డి, నజీర్ బేగ్, విక్రమ్ రెడ్డి, ఏ. వెంకటేష్, శివకుమార్ కావలి, కిషన్ నాయక్, బాసు నాయక్, లక్ష్మణ్ నాయక్, శివ, చిన్న, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - మిడ్జిల్

ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మిడ్జిల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా మహమ్మద్ గౌస్ , బాలయ్య మాట్లాడుతూ, పేదల సంక్షేమం కోసం ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని, ఆమె చేసిన సేవలు నేటికీ ప్రజలు గుర్తించుకుంటున్నారన్నారు. దేశం కోసం త్యాగం చేసిన గాంధీ కుటుంబం అని అన్నారు. దేశ సమగ్రత కోసం తన ప్రాణాలనే తున్నప్రాయంగా అర్పించారని చెప్పారు. మహిళా హక్కుల కోసం ఎంతో పోరాటం చేసిన ఘనత ఇందిరా గాంధీకి దక్కుతుందన్నారు. గరీబీ హటావో, మహిళా శక్తీకరణ, దేశ ఐక్యత కోసం ఆమె చేసిన కృషి తరం తరానికి ఆద ర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, నాయకులు రాములు, సత్యం గౌడ్, కంచనపల్లి నరసింహులు, బంగారు, అశోక్ కుమార్, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు కృష్ణ యాదవ్, రమేష్, బీరయ్య,

నవతెలంగాణ - నవాబ్ పేట

మండలంలోని యన్మన్ గండ్ల గ్రామంలో భారతదేశ తొలి మహిళా ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి హమీద్ మహేక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ దేశానికి ఇందిరమ్మ చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోస్గి కాశమ్మ , మార్కెట్ డైరెక్టర్ జమ్మూ కోస్గి రాజు , మైనా రిటీ మండల అధ్యక్షులు వాయిద్ బ్యాగరి, చిన్నరాజు బ్యాగరి నర్సి ములు , మున్నూరు రాజు , కొనింటి బాలయ్య , కోస్గి వెంకటయ్య , నిరటి కేశవ్ , అబ్బుల్ల, డబ్బ రాజు , కోస్గి లక్ష్మయ్య , బ్యాగరి నర్సి ములు , కోస్గి శేఖర్ ,ఎర్ర రామస్వామి పాల్గొన్నారు.









"పెన్షనర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి"



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టర్ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు 11 నెలలు గడుస్తున్నా అమలు చేయడం లేదన్నారు . మొదటి తేదీన జీతాలు తప్ప మిగతావి పట్టించుకోవడం లేదని, దసరాకు, దీపావళి పండుగల సందర్భంగా డీఎలు వస్తాయని, ఎదురు చూసిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు . అపరిచితంగా ఉన్న పెన్షన్ల సమస్యలు తక్షణమే ప్రభుత్వం పరిష్కారం చేయాలని, లేనిచో ఆందోళనలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె.రామదాసు,జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నరసింహ,జిల్లా నాయకులు ఎస్.కిష్టయ్య, జి.రాములు, బి. హన్మంతు, టీ.ఈశ్వరయ్య గౌడ్,కె.రాములు, ఇ.కె.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని కలిసిన..
మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత



నవతెలంగాణ - జడ్చర్ల

పట్టణ అభివృద్ధి దిశలో దృష్టి సారించి మున్సిపల్ కౌన్సిలర్స్ అందర్నీ ఏకతాటికి తీసుకొచ్చిన మాజీ మంత్రివర్యులు డాక్టర్ లక్ష్మారెడ్డి ని నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత అలాగే వారి పాలకవర్గం కౌన్సిలర్స్ అందరూ మంగళవారం హైదరాబాదులో కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తూ పట్టణ అభివృద్ధికి మేమంతా కలిసి పనిచేస్తామని తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం



నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలో కుచ్చర్కల్ గ్రామపంచాయితీలో మంగలి రాములు(68) అనారోగ్యంతో మరణించారు. మృతికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెపారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబ సభ్యులకు రూ.5000లు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన గౌరవ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, కరుణాకర్ గౌడ్, పోలేమోని రమేష్, మంగలి ఆంజనేయులు, చెన్నయ్య, రజినీకాంత్, బాలు, నగేష్ గ్రామస్తులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

దళారులతో నష్టపోతున్న రైతన్నలు



నవతెలంగాణ - బాలానగర్

ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు వర్షా ఆధారానికి సాగుచేసిన మొక్కజొన్న, పత్తి తదితర పంటలు రైతులు పండించారు. పత్తికి రసాయన ఎరువులు క్రిమిసంహారక మందులు రైతులు పెట్టుబడి పెట్టలేక వ్యాపారుల వద్ద ఉర తెచ్చిన మందులకు తక్కువైనా ఎక్కువైనా అతనికే పత్తి అమ్మాలని అగ్రిమెంటు ఉన్నది. బాలానగర్ మండల పరిధిలోని గుడిత్యాల గ్రామంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్నగర్ కు చెందిన వ్యాపారస్తుల వద్ద రసాయన ఎరువులు కిమిడి సమ్మరక మందులు తెచ్చి తక్కువ ధరకే పత్తిని కొనుగోలు చేస్తూ అమ్మేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్నగర్ వ్యాపారులు బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామంలో షాద్నగర్ మార్కెట్లో రూ.7,700 ధర ఉండగా గ్రామాలకు వచ్చి రూ.6900 కు కొనుగోలు చేస్తున్నారు. క్వింటాల్‌కు రూ. 800ల చొప్పున నష్టపోతున్నట్లు సమాచారం తెలిసింది.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎస్ఐ విక్రమ్



నవతెలంగాణ - నవాబ్ పేట

సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ విక్రమ్ స్మార్ట్ ఫోన్ వినియోగదారులకు పలు రకాల సూచనలు సలహాలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ మొబైల్ ఫోన్లకు అనుమానాస్పద కాల్స్, మెసేజ్లు,ఈ మేయిల్స్, లింక్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.సైబర్ నేరస్తుల నుంచి వచ్చే ఫోన్ మెసేజ్లు క్లిక్ చేయవద్దని చెప్పారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్ సందేశాలపై (cybercrime.gov.in) లో తక్షణమే ఫిర్యాదు చేయాలని, సైబర్ నేరస్తులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా తక్షణమే వ్యవహారించాలని సూచించారు.

గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయాలి

• డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీనివాసులు

నవతెలంగాణ- వనపర్తి

గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ శ్రీనివాసులు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ పరిమిల, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వంశీకృష్ణ అక్టోబర్ నెలలో జరిగిన శిశు మరణాలు, వాటి కి గల కారణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు , ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గర్భవతికి పోషకాహార ప్రాముఖ్యత, లభ్యత గురించి ఆరోగ్య విద్య బోధన చేయాలన్నారు. బిడ్డకు తల్లి పాల ప్రాముఖ్యత గురించి వివరించాలని సూచించారు. ఈ సమావేశంలో పరిపాలన అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, ఎన్సీడీపీఓ డాక్టర్ రామచంద్రరావు, గోపాల్‌పేట , మదనాపూర్, పెద్దమందడి, వీపనగండ్ల, యూపీహెచ్సీ గాంధీ నగర్ వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ
శతాబ్ధి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ- వనపర్తి

ముదిరాజ్ మహాసభ శతాబ్ది ఉత్సవాలు, మత్స్యకార దినోత్సవ వేడుకలను మత్స్యకారులు ప్రతి పల్లెలో ఘనంగా నిర్వహించాలని జిల్లా చీఫ్ ప్రమోటర్ పుట్ట బాలరాజు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వనపర్తి ఆధ్వర్యంలో ముదిరాజ్ మహాసభ శతాబ్ది ఉత్సవాల పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలరాజు మాటాడుతూ ఈనెల 21న ప్రపం చ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించి ప్రతి పల్లె, మండల, జిల్లా కేంద్రాల్లో జెండా ఎగరవేసి ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రమోటర్స్ బొల్లె ద్దుల బాలరాజు, రంగస్వామి, బీచ్‌పల్లి, కృష్ణయ్య, సురేందర్ బాబు, కాశన్న, లక్ష్మయ్య హుస్సేన్, నాగేంద్రం, కృష్ణయ్య, మనోహర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్వేష శక్తుల నుంచి
రాష్ట్రాన్ని రక్షించుకుందాం

• వామపక్ష నాయకుల పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు

నవతెలంగాణ-వనపర్తి

మతోన్మాద విద్వేష శక్తుల నుండి తెలంగాణను రక్షించుకుందామని వామపక్ష నాయకులు పిలుపు నిచ్చారు. సీపీఎం జిల్లా కార్యాలయంలో పుట్ట ఆంజనేయులు అధ్యక్షతన మంగళవారం సీపీఎం, సీపీఐ, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి హనుమంతు మాట్లాడుతూ శ్రామికుల ఐక్యతను బలోపేతం చేద్దామని, మతసామరస్యాన్ని కాపాడుకుందాం అని వామపక్ష పార్టీలు రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపుమేరకు ఈ నెల 24న యాదవ భవన్‌లో వామపక్షాల జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణలో ప్రజల మధ్య మతపరమైన విభేదాలు పెంచేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తీవ్రంగా ప్రయత్నిస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయన్నారు. ప్రజలపై ధరల భారం పెంచుతూ ,నిరుద్యోగం పెంచుతూ, ఉపాధి సమస్యలతో సతమతమవుతున్న ప్రజలను మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టి మతసామరస్యం లేకుండా లౌకిక రాజ్యాంగాన్ని తుంగలోకి తొక్కి బీజేపీ మతోన్మాద శక్తులు ప్రయత్నిస్తున్నాయని దీన్ని తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ మత పరమైన ఎజెండాలు ముందుకు తెస్తున్నారని కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ఈ పదేండ్ల కాలంలో ప్రజాస్వామ్యం, భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. మన దేశం ప్రపంచంలోనే రోజురోజుకీ పతనం అవుతున్నదని ,రైతులు ,కూలీలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, దళితులు, ఆదివాసీలు, మహిళలు, మైనారిటీలపై దాడులు పెరుగుతున్నాయని హోం మంత్రిత్వ శాఖ లెక్కలే చెబుతున్నాయని విమర్శించారు. తెలంగాణ వామపక్ష పార్టీలు కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాల పట్ల ప్రజలను చైతన్యం చేయడానికి మతసామరస్యాన్ని కాపాడటమే లక్ష్యంగా ముందుకు వస్తున్నాయని, ప్రజా సమస్యలు, పౌర హక్కులు, లౌకికతత్వం, ప్రజాస్వామ్యం, సామరస్యం రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం నిరంకుశ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా అందరినీ ఏకతాటి మీదకు తేవడానికి కృషి చేద్దామని, మతోన్మాద రాజకీయాలకు తెలంగాణ గడ్డ మీద స్థానం లేదని చాటి చెబుదామని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.రాజు, సీపీఎం వనపర్తి పట్టణ కార్యదర్శి పరమేశ్వర చారి, సీపీఐ పట్టణ నాయకులు, గోపాలకృష్ణ, రమేష్, సీపీఐ (ఎంఎల్)మాస్‌లైన్ పట్టణ నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బంజారా గిరిజన భూములకు పట్టాలివ్వాలి

• తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



వినతి పత్రమిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

నవతెలంగాణ- వనపర్తి

తరాల తరబడి బంజారా గిరిజన కుటుంబాలు సాగు చేసుకుంటున్నా అటవీ భూములకు పట్టాలివ్వాలంటూ మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వనపర్తి రెవెన్యూ డివిజన్ ఏవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాజు, ఎం.ఆంజనేయులు మాట్లాడుతూ వనపర్తి జిల్లా ఘణపురం మండలం మామిడిమాడ శివారు, షాపూరం శివారులలో కర్నె తండా , వెనికి తండా, మేడి భావితాండ, బక్కతాండ, ముందరితాండ, మిట్య తండాలకు చెందిన దాదాపుగా 400 కుటుంబాలు తాతల తరాల నుంచి 463 ఎకరాల భూములు సాగు చేస్తున్నారన్నారు. తరాలు మారినా సాగులో ఉన్న బంజారా గిరిజనులకు పట్టాదారు పాసు బుక్కులు ఇవ్వక పోవడంతో వారు ప్రభుత్వ పథకాలకు నోచుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.అజయ్, సహాయ కార్యదర్శి ఆర్.దేవన్న తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

• సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా, డీఎంకు వినతి



డిపో ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-వనపర్తి

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని, తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీఐటీయూ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి ఆర్టీసీడిపో ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం డిపో మేనేజర్, కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 డిసెంబర్‌లో గత ప్రభుత్వం ఆంక్షలు విధించందని వాటిని ఎత్తివేసి ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యూనియన్ కార్యకలాపాలకు అనుమతిస్తామని ఆర్టీసీ కార్మికులకు హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకోవడం అనేది పాలకుల భిక్ష కాదని దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కని ట్రేడ్ యూనియన్ యాక్ట్ 1926 ఉందని ఈ హక్కును పాలకవర్గాలు హరించి కార్మికుల గొంతు నొక్కడం అత్యంత దుర్మార్గమన్నారు. ఆర్టీసీ కార్మిక హక్కులను కాపాడాలని లేనిపక్షంలో ఆర్టీసీ కార్మికుల తరపున సీఐటీయూ పోరాటాలను నిర్వహిస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, కే.సునీత, జిల్లా సహాయ కార్యదర్శి ఏ.బుచ్చమ్మ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరఆచారి, సిఐటియు సీనియర్ నాయకులు డి.కురుమయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, నాయకులు జి.బాలస్వామి, నాగరాజు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గంధం గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

తూముకుంట సొసైటీ ఆధ్వర్యంలో..
కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యేనా..?

• చైర్మన్ వేరే పార్టీ వ్యక్తి అనే అనుమతి ఇవ్వడం లేదనే ఆరోపణ

• రెండు కేంద్రాలుంటే నిరీక్షణ తప్పుతుందంటున్న రైతులు

నవతెలంగాణ-వీపనగండ్ల

మండలంలోని తూంకుంట సింగిల్‌విండో ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యేనా నని మండల రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే పాన్‌గల్ సొసైటీ ఆధ్వర్యంలో దాని పరిధిలోని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారభించిన పాలకులు తూంకుట సొసైటీ ఆధ్వర్యంలో ఎందుకు ప్రారంభించడం లేదంటున్నారు. తూంకుంట సింగిల్ విండో ఆధ్వర్యంలో గతంలో తూముకుంట, సంగినేనిపల్లి, బొల్లారం, కల్వరాల, వీపనగండ్ల, సంపత్‌రావుపల్లి, వల్లభాపురం, నాగర్లబండ తండాలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి వరిధాన్యం కొనుగోలు చేశారు. తూంకుంట సింగిల్ విండో సొసైటీ చైర్మన్ బీఆర్ఎస్‌కు చెందిన వారు కావడం వల్లే కొనుగోలు కేంద్రాలకు అనుమతులు ఇవ్వడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు తూము కుంట సొసైటీ ద్వారా ధాన్యం కొనుగోలు చేయకుండా నిలిపివేసి మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలోనే కొనుగోలు చేయాలని చూస్తున్నారంటున్నారు. ఆ గ్రామాల రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకుల వద్దకు వెళ్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు వేడుకుంటున్నా పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ఐకేపీ, సింగిల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తే ధాన్యం విక్రయించేందుకు నిరీక్షించాల్సిన అవసరం ఉండదంటున్నారు. ఒకే కొనుగోలు కేంద్రం ఉంటే అక్కడే నెలల తరబడి వేచి చూడాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తే త్వరగా తూకాలు జరిగి రైతులకు ఇబ్బంది ఉండదని తుంకుంట సొసైటీ పరిధిలోని ఉన్న రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి తూం కుంట సింగిల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

అనుమతులు వస్తే ప్రారంభిస్తాం

-రామన్‌గౌడ్, తూముకుంట సింగిల్ విండో చైర్మన్



తూంకుంట సింగిల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై చైర్మన్ రామన్‌గౌడ్‌ను వివరణ కోరగా జిల్లా అధికారులు అనుమతులు ఇవ్వలేదని, అను మతులు వచ్చిన వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని తెలిపారు.



తూంకుంట సింగిల్‌విండో కార్యాలయం

పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి



తుంకుంట సింగిల్ విండో సొసైటీ పరిధిలో ఉన్న గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి. రైతులు ధాన్యం కల్లాల్లో ఆరబోసుకొని ఎదురు చూస్తు న్నారు. ఒకే కేంద్రం ఉంటే రోజుల తరబడి రైతులు అక్కడే నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంటుంది జిల్లా అధికారులు, మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవ తీసుకొని రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి.

-ఆర్.మౌలాలి
మాజీ సర్పంచ్, సీపీఎం మండల నాయకుడు

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

• కలెక్టర్ ఆదర్శ్ సురభి



నవతెలంగాణ-వనపర్తి

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వరి ధాన్యం కొనుగోలు పై సమీక్ష నిర్వహించారు. కొనుగోలు కేంద్రాలకు ఇప్పటి వరకు ధాన్యం ఎంత, కొనుగోలు చేసి మిల్లులకు పంపిన ధాన్యం ఎంత, ధాన్యం అమ్మిన రైతులకు ఇప్పటి వరకు జరిగిన చెల్లింపులు ఎంత అని అధికారులను ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చిన వెంటనే నిబంధనలకు అనుగుణంగా తేమ శాతం ఉంటే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, వెంటనే ఆన్లైన్ లో డాటా ఎంట్రీ చేయించాలని సూచించారు. ఏదేని కారణం చేత మిల్లర్లు ధాన్యం దించుకోకుంటే వెంటనే సంబంధిత వ్యవసాయాధికారి వెళ్లి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూర్పారబట్టనికి ఫ్యాన్‌లు, టార్పలిన్‌లు, గన్ని బ్యాగులు సరిపడ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మ, సహకార సంఘాలు, వ్యవసాయ శాఖ అధికారులు, సివిల్ సప్లై తదితర అధికారులు సమన్వయంతో పని చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా, అమ్మిన ధాన్యానికి వెనువెంటనే డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్‌సప్లై అధికారి విశ్వనాథ్, వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, కో ఆపరేటివ్ అధికారి ప్రసాద్ రావు, డిఆర్డీఏ పీడీ ఉమాదేవి, డీపీఎం తదితరులు పాల్గొన్నారు.

ప్రతిరోజు కేంద్రాలను పరిశీలించాలి

తహసిల్దార్లు ప్రతిరోజు తమ మండల పరిధిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మూడింటిని సందర్శించి, కొనుగోళ్ల జరుగుతున్న తీరును పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి తహసిల్దార్లతో ధాన్యం కొనుగోళ్ల అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తహసీల్దార్లు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పని సక్రమంగా నడుస్తుందా లేదా పర్యవేక్షించాలన్నారు. తహసీల్దార్లు, ఆర్ఐలు తమ పరిధిలో ఉన్న మిల్లులను సందర్శించి అక్కడ ధాన్యం దింపుకోవడంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయంపై ఫీడ్ బ్యాక్ ఇవ్వాలన్నారు.

తాగునీరు, పారిశుధ్యంపై దృష్టి సారించాలి

జిల్లాలో తాగు నీరు, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి తాగు నీరు, పారిశుధ్య కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో మరుగుదొడ్లు లేని ఇల్లు ఉండకుండా చూడాలని, పేదలకు స్వచ్ఛ భారత్ కింద ఉచిత మరుగుదొడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మరుగుదొడ్లు లేని ఇండ్లు జిల్లాలో 365 గుర్తించినట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కలక్టర్ దృష్టికి తేగా గుర్తించిన వాటికి వెంటనే నిధులు మంజూరు చేసి యుద్ధప్రాతిపదికన నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ మురుగు నీటి కాలువ చివరలో కమ్యూనిటీ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. సేకరించిన తడి చెత్త నుండి సేంద్రియ ఎరువులు తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని పారిశుధ్య కార్మికులను సన్మానించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగు నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీఆర్డిఏ పీడీ ఉమాదేవి, మిషన్ భగీరథ కార్యనిర్వహక ఇంజనీరు మేఘారెడ్డి, డీపీవో సురేష్, జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ నాయక్, డీపీఆర్వో సీతారాం తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ కళాయాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ- వనపర్తి



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రారంభించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ కళాయాత్రను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి కోరారు. మంగళవారం అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, జి.వెంకటేశ్వర్లుతో కలిసి ఐ.డి.ఓ.సి ప్రాంగణంలో ప్రజా పాలన విజయోత్సవ కళా యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ద్వారా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పై ప్రజలకు ఆట పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ సాంస్కృతిక శాఖ కళాకారులు నేటి నుంచి డిసెంబర్ 7 వరకు కళాజాత నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా డిసెంబర్ 6వ తేదీన రాష్ట్ర సాంస్కృతిక శాఖ నుంచి అంతాదుల నాగరాజు కళా బృందం వనపర్తి జిల్లాలో భారీ కళా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం, డీపీఓ సురేష్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, ఏఓ భానుప్రకాష్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చౌరస్తా లో ఇ ందిరాగాంధి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ వర్ధన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, యుగంధర్ రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, వనం మల్లేష్, జగదీశ్వర్‌రెడ్డి, సత్యం, సత్య నారాయణ రెడ్డి, వెంకటాయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు: పట్టణంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాయచూరు పరమేష్, పట్టణ అధ్యక్షుడు నల్గొండ శ్రీనివా సులు, తులసిరాజ్ యాదవ్, రహమతుల్లా, మొగిలి గంగాధర్ గౌడ్, మహమూద్, గణేష్ ముదిరాజ్, ఈర్లదిన్నె శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురంలో..

మదనాపురం: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శి జగదీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ, ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు ఆవుల రాఘవేంద్ర, మైనారిటీ కార్యదర్శి ఖాజా మైనొద్దిన్, దంతనూర్ గ్రామ అధ్యక్షుడు వెంకటన్న, నాయకులు వేమన్న,వెంకట్ నారాయణ, మహదేవన్ గౌడ్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

అటవీశాఖ అధికారులతో ఎంపీ, ఎమ్మెల్యేల భేటీ

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి నియోజకవర్గ పరిధిలో వివిధ కారణాలతో పెండింగ్లో ఉన్న పలు అభివృద్ధి పనులపై మంగళవారం ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సంబంధిత అటవీ శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ మేరకు సమస్యల పరి ష్కారానికి అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీసానుకూలంగా స్పందించినట్లు వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి త్వరలోనే పూర్తిస్థాయిలో అనుమతులు అందుతాయని అనుమతులు అందిన వెంటనే పనులు ప్రారంభించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో వనపర్తి అటవీ శాఖ జిల్లా అధికారి రామాంజనేయులు పాల్గొన్నారు.

నేడు మాజీ మంత్రి హరీష్‌రావు రాక

నవతెలంగాణ- మదనాపురం

మాజీ మంత్రి హరీష్ రావు బుధవారం కురుమూర్తి ఆలయం దర్శనం కోసం వస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిట్లి యాదగిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తకోట మండలం నుండి రోడ్డు మార్గం ద్వారా మదనాపురం మీదుగా కురుమూర్తికి వెళ్తారన్నారు. మండ లంలోని బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో హరీష్ రావుకు ఘన స్వాగతం పలుకాలని కోరారు.

బాధితులకు సెల్ ఫోన్లు అందజేత

నవతెలంగాణ -ఆత్మకూరు

అమరచింత పట్టణంలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న 11 మంది బాధితులకు మంగళవారం ఎస్సై సురేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఫిబ్రవరి నుండి ఇప్పటివరకు ఫోన్లు పోయినట్లు 108 దరఖాస్తులు రాగా సాంకేతిక సాయంతో 40 వరకు రికవరీ చేసి బాధితులకు అందజేశామన్నారు.

ఘనంగా 'రాచాల' జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- వనపర్తి



బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ జన్మదిన వేడు కలను ఆయన అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తకోట పట్టణంలోని బీపీఆర్ గార్డెన్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, రాచాల యుగంధర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో రాచాల అభిమానులు, యువకులు పెద్ద ఎత్తున స్వ చ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హాజరై రాచాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ బిసి పొలిటికల్ జేఏసీ అన్ని వర్గాల ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. అన్యాయం ఎక్కడ జరిగినా అక్కడ పోరాటం చేసి సమస్యను పరిష్కరించే విధం గా కృషి చేస్తానన్నారు. స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి తనను ఆశీర్వదించిన అభిమానులకు, శ్రేయోభిలాషులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ యార్డు చైర్మన్ ప్రశాంత్, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ కలాం పాషా, మెడికల్ సిబ్బందితో పాటు నిర్వాహకులు వివి గౌడ్, రాఘవేందర్, సూగూరు రాజశేఖర్, అంజన్న యాదవ్,మహేందర్ నాయుడు, ముష్టి వేణు, సం పత్ కుమార్, శివ శంకర్, గౌతమ్ శంకర్ గౌడ్, రమేష్ సాగర్, శివ యాదవ్, అమ్మపల్లి బాలు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బిసి సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వాహనదారుడు హెల్మెంట్ ధరించాలి

• ఎస్పీ రావుల గిరిధర్



నవతెలంగాణ వనపర్తి

ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని ఎస్పీ రావుల గిరిధర్ వాహనదారులకు సూచించారు. మంగళవారం మెన్స్ డే సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రేమ్ టైలర్ నానమోని మన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్మెంట్ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రేమ్ టైలర్ షాపులో రెండు జతలు బట్టలు కుట్టించుకున్న వారికి ఉచితంగా హెల్మెంట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మన్యం టైలరింగ్ వృత్తిలో ఉంటూ ఎదుటివారు క్షేమం కోసం పాటు పడుతున్నారని అభినందించారు. అనంతరం మన్యం కూతురు కావేరి పెన్సిల్‌తో గీసిన ఎస్పీ చిత్రపటాన్ని ఎస్పీకి బహుకరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పి, వెంకటేశ్వరరావు, సీఐ, క్రిష్ణ, ఎస్సైలు హరిప్రసాద్, జలేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఏఎస్సై, నిరంజన్, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రసిడెంట్, చిన్నమ్మ తామస్, సఖి సెంటర్ నిర్వాహకురాలు కవిత తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం

నవతెలంగాణ-వీపనగండ్ల



శిబిరాన్ని ప్రారంభిస్తున్న క్లబ్ సభ్యులు

మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో సత్యసాయి సేవసమితి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సహకారంతో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం విజయవంతమైంది. శిబిరాన్ని లైన్స్‌క్లబ్ గవర్నర్ చెన్నకేశవరెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ప్రారంభించగా జనరల్ ఫిజీషియన్, కంటి, ఆర్థోపెడిక్, గుండె తదితర వైద్య నిపుణులు పాల్గొని దాదాపు 360 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశా రు. గ్రామీణ ప్రాంతంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడంపై మండల ప్రజలు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి చెన్నకేశవరెడ్డి, నరసింహ, ధీరజ్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, రాఘవేందర్, తెప్ప శీను, నరేందర్‌రెడ్డి, నారాయణ, హెచ్ఎం రాజవర్ధనాచారి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, జితేందర్, గ్రామ సత్యసాయి సేవ భజన మండలి కన్వీనర్ సి.శీని వాసులు శెట్టి, భజన మండలి సభ్యులు ఏ.గంగిరెడ్డి, ఏ.సంజీవరెడ్డి, ఏ.దశరథ గౌడ్, బాలుచారి, పద్మ ఏ.కుసుమ, కవిత తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలుద్ధాం

నవతెలంగాణ -మదనాపురం



రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలుద్ధామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాచాల యుగేందర్ గౌడ్ అన్నారు. కొత్తకోట మండల కేంద్రంలోని బిపిఆర్ గార్డెన్ లో మంగళవారం రాచాల యుగేందర్ గౌడ్ జన్మదిన వేడుకల సందర్భంగా మదనాపురం మండలం అజ్జకోలుకు చెందిన మాజీ వార్డ్ సభ్యులు తోకల రవితో పాటు ఇతర గ్రామాల ప్రజలు రక్తదానం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాగితాల తిరుపతి రెడ్డి,నాయకులు జేసిబి అరుణ్,మహేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో..

పెబ్బేరు: పట్టణంలోని సాయిబాబా ఆలయంలో మేకలు ఎల్లయ్య గురుస్వామి 18 సంవత్సరాలు మాలధారణ పూర్తి అవుతున్న శుభసందర్భంగా శిష్య బృందం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో 80 మంది రక్తదానం చేశారు. గురుస్వామి మేకల ఎల్లయ్య రక్తదానం చేసిన వారిని అభినందించారు కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

నవతెలంగాణ -వీపనగండ్ల

రైతుల సౌకర్యార్థం ప్రభుత్వమే వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఏపీఎం బిచ్చన్న అన్నారు. మండల పరిధిలోని కొర్లకుంట గ్రామంలో మంగళవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విజయ్, సీసీ మాధవస్వామి, మాజీ సర్పంచ్ నారాయణ, మహిళా సంఘం సభ్యులు, గిరిజన సంఘం మండల నాయకులు రత్నావత్ వర్ష నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలన

నవతెలంగాణ-పెంట్లవెల్లి

జటప్రోలు గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ సీతా రామారావు పరిశీలించారు. అనంతరం వారు సంబంధిత సిబ్బందికి తగు చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. అనంతరం వారు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణానది తీరంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఒకే సువిశాల ప్రాంగణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఉచిత విద్యా వసతిని కల్పించడానికి ప్రభుత్వం ఈ పాఠశాల ఏర్పాటుకు ముందడుగు వేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బన్సీలాల్, ఎమ్మార్వో జయంతి, ఆర్ఐ శివన్న గౌడ్, జూనియర్ అసిస్టెంట్ ఉమాదేవి, మాజీ వైస్ ఎంపీపీ భీమ్ రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వెల్దండ : మద్దతు ధరతో రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కట్టిస్తు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి శోభారాణి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ అధికారి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సన్నబడ్లకు నిర్ణయించిన ధరతోపాటు రూ.500 బోనస్ అందించడం జరుగుతుందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో వరిధాన్యం విక్రయించి మద్దతు ధర తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో వెల్దండ ఏఈఓ సురేష్ గౌడ్, పీఏసీఎస్ సిబ్బంది బిక్షపతి తదితరులున్నారు.

పరిసరాల శుభ్రత పై అవగాహన



నవతెలంగాణ-తాడూరు

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన మంగళవారం నిర్వహించారు. అదే విధంగా అంతర్జాతీయ శౌచాలయ టాయిలెట్ దినోత్సవం సందర్భంగా కొత్తగా టాయిలెట్ మంజూరు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎంపీఓ బ్రహ్మచారి మాట్లాడుతూ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అంగన్వాడీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని తల్లి బిడ్డల యొక్క ఆరోగ్యం చూసే క్రమంలో ఐసీడీఎస్ టీచర్ల పాత్ర ఎంతో ఘనసీయమని, వారికి పారిశుద్ధ్యం పై వ్యక్తిగత పరిసరాల శుభ్రత పై మంచి అవగాహన కల్పించే బాధ్యత ఉందన్నారు. దానిని సక్రమంగా నిర్వర్తించి పారిశుద్ధ్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే ఎంతో మెరుగైన సేవలు అందిస్తున్న మల్టీపర్పస్ వర్కర్ బాలయ్యని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ భారతి, ఏపీవో, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-కోడేరు

మండల పరిధిలోని కొండ్రావుపల్లి గ్రామానికి కొల్లాపూర్ నుంచి కొండ్రావుపల్లి మీదుగా వనపర్తికి, నాగర్‌కర్నూల్‌కు బస్ సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం), డీవైఎఫ్ఐ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉమా శంకర్ గౌడ్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం), డీవైఎఫ్ఐ గ్రామ కమిటీల నాయకులు శివ, రాజులు మాట్లాడుతూ గతంలో కొల్లాపూర్ నుంచి కల్వకోలు, కొండ్రావుపల్లి మీదుగా తీగలపల్లి వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండేదన్నారు. వనపర్తికి కూడా కొండ్రావుపల్లి మీదుగా బస్ సౌకర్యం ఉండేదన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల బస్సులను నిలిపివేయడంతో ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలనీ, లేనిచో ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువజన సంఘం నాయకులు రామకృష్ణ, రోహిత్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



నవతెలంగాణ-బల్మూరు

మండల పరిధిలోని అనంతవరం గ్రామానికి చెందిన కొండ్ల బాలస్వామి(57) అనే రైతు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు మంగళవారం తన వ్యవసాయ పొలంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. అప్పుల వారు వేధిస్తుండడంతో, చేసిన అప్పులు తీర్చేదెట్లా అనే బెంగతో మనస్థాపం చెంది గత కొంతకాలంగా ఆందోళనగా కనిపిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం ఉదయం ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లి మృతి చెందినట్లు తెలిపారు. బాధి తుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బైకు అదుపుతప్పి ఇద్దరికీ గాయాలు

నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలోని ఆన్‌రాస్ మిట్ట దగ్గర బైక్ అదుపు తప్పి ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. గ్రామస్తుల వివరాల మేరకు పాలెం గ్రామానికి చెందిన మన్యం, బాలిక రాధా బైక్ పైన వెళ్తుండగా బైక్ అదుపుతప్పి కింద పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు అంబులెన్స్‌కు సమాచారం అందించి నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

కిడ్నీ బాధితునికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన గోరటి భరత్ కుమార్ 2 కిడ్నీలు ఫెయిల్ చికిత్స పొందుతున్నడు. భరత్ శస్త్ర చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్నానని కథనం పై వార్తాపత్రికలలో వచ్చిన సమాచారాన్ని స్నేహితుల ద్వారా తెలుసుకున్న వెల్దండ మండలం అజ్జాలాపూర్ గ్రామానికి చెందిన నల్లవెల్లి మహేష్ అమెరికా దేశంలో ఉంటూ విద్యావాసం చేస్తున్నాడు. భరత్ శస్త్రచికిత్స కోసం రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. భరత్ చికిత్స కోసం తనవంతు మరింత కృషి చేసేందుకు ప్రయత్నిస్తానని స్నేహితుల ద్వారా తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
బుధవారం నవంబర్ 20, 2024 www.navatelangana.com

ఏం చేశారని వారోత్సవాలు

- బీఆర్ఎస్ నాయకులు పోలే అశోక్



నవతెలంగాణ-వెల్దండ

కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని సంవత్సరం వారోత్సవాలు నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ మండల నాయకులు పోలే అశోక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మార్పు మార్పు అంటూ కాంగ్రెస్ హయంలో రైతులను నిండా ముంచారని ఆరోపించారు. అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడం వారోత్సవాలు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఇంతవరకు నెరవేర్చలేదని తెలిపారు. లగచర్ల గ్రామంలో ఫార్మాసిటీ కోసం అక్రమంగా భూములు తీసుకొని అడ్డు వచ్చిన వారిని అరెస్టు చేయడమేనా ప్రజాపాలన అంటే ఇదేనా అని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు అబద్ధాలేనన్నారు. ప్రజలను మోసం చేసి గెలిచిన నాయకులు చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధి చేసి చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, జంగయ్య, గంగాధర్, నారాయణ, రాములు తదితరులు ఉన్నారు.

అమెరికాలో గౌరవం..
ఇండియాలో ప్రశంసలు

- హ్యూస్టన్ నగరంలో అపూర్వ గౌరవం
- తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ హ్యూస్టన్
- పదవ వార్షికోత్సవ వేడుకల్లో సుంకిరెడ్డికి సత్కారం
- కొనసాగుతున్న సేవల పరంపర
- ఉచిత కంటి వైద్య చికిత్సా శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఐక్యతా ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి భారతదేశం, తెలంగాణ ప్రాంతం నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి ప్రాంతానికి చెందిన వారు. ఈయన సొంతగడ్డకు చేసిన సేవలకు గుర్తింపుగా అమెరికాలో ఆయనను ప్రశంసించారు. ఆయన పట్టుదల అంచలంచెలుగా ఎదిగిన తీరు ప్రజాసేవలో దూసుకెళ్తున్న తీరు నియోజకవర్గంలోనే, జిల్లాలోనే చర్చనీయాంశంగా మారింది. పుట్టుకతో భూస్వామి కాదు. కోట్ల రూపాయలు నిల్వ ఉన్న కుటుంబం కాదు. ఆయనకు ఉన్నదల్ల పట్టుదల. తను ఎంచుకున్న లక్ష్యం సాధించడానికి సొంతగడ్డపై ఉన్నత చదువులు పూర్తి చేసుకొని వృత్తి రిత్యా అమెరికా వెల్లారు. అక్కడి దశాబ్దకాలానికి పైగా ఉండి ఆర్థికంగా నిలదొక్కుకున్నారు. డబ్బులు సంపాదించినా ఆయనకు ఎదో ఒక వెలితి కనిపించింది. మన ప్రాంతం వారికి సాటి వారి బాధలను మనం ఏమైనా పరిష్కారం చేయగలమా అని ఆలోచించారు. అందుకే ఆయన ఐక్యత ఫౌండేషన్ పేరుతో పలు స్వచ్ఛంద కార్యక్రమాలు చేశారు. ఒకటి కాదు, రెండు కాదు అనేక పనులు నిర్వహించి పేదల గుండెల్లో నిలదొక్కుకున్నారు. కల్వకుర్తి ప్రాంతంలో మౌలిక వసతులు లేని ప్రభుత్వ పాఠశాలలకు తాగునీరు, పర్నీచర్, విద్యార్థులకు పుస్తకాలు అందించారు. ఉన్నత చదువులు పూర్తి చేయాలని అనేక మంది పేద పిల్లలకు ఫీజులు కట్టారు. ఉచిత వైద్యం అందించాలన్న లక్ష్యంతో అంబులెన్సుల ద్వారా నాణ్యమైన వైద్యం అందించేలా ప్రయత్నం చేశారు. గ్రామాలలో సీసీ రోడ్లు, దేవాలయాల నిర్మాణం పాతవాటిని పునరుద్దరణ నిరుద్యోగులకు ఉద్యోగం కోసం శిక్షణ, బూట్లు, బట్టల అందజేత, మహిళలకు కుట్టుమిషన్‌లో నైపుణ్యత కల్గించడం, చెంచులు, పేదలకు పక్కా ఇండ్ల నిర్మాణం వంటివి చేశారు. అన్నిటికి మించి కంటి వైద్యం చేసి అనేక మందికి చూపు అందించారు. ఇప్పటికే వెల్దండ మండల పరిధిలో శంకర నేత్రాలయ వారి సహకారంతో వందల వేల మందికి చికిత్స అందించారు. కొందరికి ఆపరేషన్లు, కండ్ల అద్దాలను అందజేశారు. మంగళవారం నుంచి శంకర నేత్రాలయ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఆమనగల్ శ్రీ లక్ష్మి ఫంక్షన్‌హాల్ కల్వకుర్తి రోడ్డులో నిర్వహించే ఈ పరీక్షలను ప్రతి ఒకరు ఉపయోగించుకోవాలని ఐక్యతా ఫౌండేషన్ చైర్మెన్ పిలుపునిస్తున్నారు. ప్రజాసేవలో ముందుకు దూసుకెళ్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని పుట్టిన గడ్డలో టాస్క్ సీఓగా బాధ్యతలు ఇచ్చి గౌరవించగా ఇక్కడి సేవలను చూసి అమెరికాలో అపూర్వ గౌరవంతో సత్కరించారు. ఈ సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పుట్టిన గడ్డ కల్వకుర్తి నియోజకవర్గానికి అందించిన అందిస్తున్న స్వచ్ఛంద సేవా అభివృద్ధి కార్యక్రమాలకు గాను.. 'తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ టాగ్ అవార్డు'తో సత్కరించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా 10వ వార్షికోత్సవం జరుపుకుంటున్న టాగ్ అసోసియేషన్ బృందానికి ప్రత్యేక అభినందలు తెలుపుతూ.. ఇంత అద్భుతంగా స్వాగతం పలికి.. ప్రతిష్టాత్మకమైన ఎక్సలెన్స్ అవార్డు తనకి అందించినందుకు గాను ముందుగా అసోసియేషన్ కార్యనిర్వాహక వర్గానికి, హ్యూస్టన్ కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణవాదులుగా మనందరినీ కలుపుతున్న భాష తెలంగాణ సంస్కతి, వేడుకలు జరుపుకోవడం ద్వారా తెలంగాణ సంప్రదాయాలు, విలువలు, గొప్ప చరిత్రను తరువాత తరాలకు బాధ్యతగా అందించొచ్చు, మనం విదేశంలో మన తెలంగాణ మూలాలున్న వ్యక్తులందరిని ఏకం చేస్తూ, మన మూలాల గురించి గర్వపడేలా, మన అనుభవాలను పంచుకోవడానికి, ఒకరికొకరు మద్దతివ్వడానికి తెలంగాణవాదులుగా మన గుర్తింపును మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తున్న అసోసియేషన్ వారిని అభినందించాల్సిన అవసరం ఉంది. భాష, సంస్కతికే పరిమితం కాకుండా సమాజసేవలో తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ హ్యూస్టన్ వారు భాగం కావడం సంతోషించాల్సిన విషయం. ఇంత గొప్ప కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న అసోసియేషన్ వారికి ప్రతిఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



పసిపిల్లల ప్రపంచమే అన్నాడు శ్రీశ్రీ : ఎమ్మెల్యే



నవతెలంగాణ కల్వకుర్తి టౌన్

ఉత్తమ ప్రపంచం అంటే పసిపిల్లల ప్రపంచమే పని శ్రీశ్రీ అన్నాడని ఎమ్మెల్సీ, ప్రజాకవి గోరేటి వెంకన్న అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన బాలోత్సవం పిల్లల జాతర ముగింపు సభలో ఎమ్మెల్సీ పాల్గొని ప్రసంగించారు. మహనీయుల జీవిత చరిత్రలు పిల్లలకు బోధించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదన్నారు. అంబేద్కర్, లెనిన్, నెల్సన్ మండేలా, మహాత్మా గాంధీ, ఐన్స్టీన్, వివేకానంద లాంటి గొప్ప గొప్ప మేధావులు, శాస్త్రవేత్తలు, గొప్ప సామాజికవేత్తలు, స్వతంత్ర పోరాట యోధులు లాంటి వారు మంచి సమాజం కోసం, ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు. గొప్ప గొప్ప వాళ్ళ జీవిత చరిత్రలు పిల్లలకు బోధించాలని, పిల్లల స్థాయికి దిగి పాఠాలు బోధించి నేర్పిన ఉపాధ్యాయులే ఉత్తమ ఉపాధ్యాయులని కొనియాడారు. ఒక మంచి కార్యక్రమం కల్వకుర్తిలో చేపట్టినందుకు నిర్వా హకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు చెన్నయ్య, మున్సిపల్ చైర్మన్ సత్యం, వైస్ చైర్మన్ షాహిద్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, రాష్ట్ర నాయకులు వీరాంజనేయులు, జిల్లా కన్వీనర్ లక్ష్మణ్, వెంకటయ్య, లక్ష్మణ మూర్తి, ఖాదర్ బషా, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఏపీ మల్లయ్య, చిన్నయ్య వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అంజనేయులు, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శవాది ఇందిరాగాంధీ

- విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య



నవతెలంగాణ-తెలకపల్లి

ఆదర్శవాది, బ్యాంకులను జాతీయకరణ చేసిన పేదల పెన్నిధి మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశానికి అందించిన ఆశయాలను, మార్గాలను సాధించుకుందామని సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ 108వ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కొమ్ము పర్వతాలు, మాజీ ఉపసర్పంచ్ బాలా గౌడ్, కొమ్ము ఆనంద్, మహిళా కాంగ్రెస్ మామిళ్లపల్లి శారద, మెట్రో శివ, మైనార్టీ నాయకులు ఎండీ.ఫరీద్, ఎండీ.చోటే మియా, బాలస్వామి, అరుణ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఆర్.రాములు, చరణ్, నరసింహ, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు



నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్రంలో 2019 డిసెంబర్ నుంచి ఆర్టీసీ కార్మిక సంఘాలపై విధిస్తున్న ఆంక్షలు ఎత్తివేయాలని. తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహించాలని, ఆర్టీసీ నిర్మాణంలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో ముందు సీఐటీయూ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక భద్రత పథకాలైన పీఎఫ్, ఎస్ఆర్‌బీఎస్, ఎస్‌బీటీ ట్రస్టులకు కార్మిక సంఘాల ప్రతినిధుల భాగస్వామ్యంతో బోర్డు ఆఫ్ ట్రస్టీలను నియమించాలని ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మిక ఉద్యమంపై ఆంక్షలు విధించి కార్మికుల నుంచి ఒత్తిడి రాకుండా చేయడం ద్వారా ఆర్టీసీని తమ ఇష్టారాజ్యంగా నడపడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం చేసిందన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని అధికారులు డిపో మేనేజర్ స్థాయి నుంచి పై అధికారులకు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పని గంటలు, పని వేళలు, పని భారాలు విపరీతంగా పెంచారన్నారు. వారంలో ఆరు రోజులపాటు సింగిల్‌కు డ్యూటీలు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను కూడా మినహాయించడం లేదని, పెరిగిన పని భారం మూలంగా మహిళలను కూడా అర్ధరాత్రి వరకు డ్యూటీలు చేయిస్తున్నారన్నారు. కొంతమంది కార్మికులకు డబుల్ డ్యూటీ చేయడం లేదని నెలకు నాలుగు డబల్ డ్యూటీ కచ్చితంగా చేయాలని, అలా చేయని పక్షంలో వారికి సెలవు ఇవ్వమని వారిపై చర్యలు తీసుకుంటామని పర్మినెంట్ డ్యూటీ చార్టులో మార్పులు చేస్తామని ఒక డిపో మేనేజర్ బహిరంగ నోటీసు బోర్డులు వేశారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆర్టీసీలో యూనియన్ కార్యకర్తలపాలకు అనుమతిస్తామని కాంగ్రెస్ ఆర్టీసీ కార్మికులకు హామీ ఇచ్చింది. 11 నెలలు గడిచిన రవాణా మంత్రి కానీ ఆర్టీసీ యాజమాన్యం కానీ కార్మిక సంఘాలతో ఒక్కసారి కూడా సమావేశం నిర్వహించలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేసి తక్షణమే గుర్తింపు సంఘాలు ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, కోశాధికారి గుంపల్లి అశోక్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు మధు, సురేష్, సత్యనారాయణ, కృష్ణయ్య, వెంకటస్వామి, బాలయ్య, వెంకటేష్, దస్తగిరి, వెంకటస్వామిపాల్గొన్నారు.



కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండల కేంద్రంలో ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ మంగళవారం ఆర్టీసీ డిపో దగ్గర సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం నాయక్, ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో కార్యదర్శి మదిలేటి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్, అంబయ్య, వెంకటేశ్వర్లు, రామయ్య, శ్రీను, నాగరాజు, అంజి గౌడ్, బాలకృష్ణ, సుధాకర్ పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారిని నియమించాలి

- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలో వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాయకులు సమస్యలు పరిష్కరించాలని శాఖ అధికారి రాజేశ్వరికి వినతి పత్రం సమర్పించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుర్మయ్య, బాలీశ్వర్ మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమ శాఖ నుంచి ప్రతి మండలానికి ఒక అధికారిని నియమించాలని కోరారు. డిసెంబర్ 3న నిర్వహించే వికలాంగుల దినోత్సవాన్ని మండల కేంద్రాల్లో నిర్వహించాలని కోరారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వికలాంగులు ఇబ్బందులు లేకుండా పనిచేసేందుకు ర్యాంపులు ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన అధికారి రాజేశ్వరి మండల కేంద్రాల్లో అధికారిని నియమించే అంశాన్ని ప్రభుత్వ పరిశీలనకు పంపుతామని, అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం మండల కేంద్రంలో జరుపుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సభ్యులు లక్ష్మణ్, కుర్మయ్య, బాలీశ్వర్, వివిధ వికలాంగుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పంట వ్యర్థాలు కాల్చడంపై వీడియో కాన్ఫరెన్స్



నవతెలంగాణ-వెల్దండ

రైతులు వరి, ఇతర పంటల వ్యర్థాలు వ్యవసాయ పొలాలలో కాల్చడం తదితర విషయాలపై రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం వెల్దండ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి, ఇతర పంట వ్యర్థాలు కాల్చడం అను అంశంపై వీడియో ప్లే ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. పలు పంట వ్యర్థాలు కాల్చడం వలన కలుగు దుష్ఫలితాలు, ఆ వ్యర్థాలను కాల్చకుండా ఏ విధంగా ఉపయోగించుకోవాలనే అంశంపై శాస్త్రవేత్తచే సలహాలు-సూచనలు అందజేశారు. పత్తి, వరి కొనుగోలు కేంద్రాల నుంచి వ్యవసాయ శాఖ మంత్రి రైతులతో నేరుగా మాట్లాడినట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి శోభారాణి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి : రైతులు వరి పంట కొయ్యలను పంట పొలాలలో కాల్చవద్దని మండల వ్యవసాయ అధికారిని రైతులకు సూచించారు. మండల పరిధిలోని పెద్ద కార్మాముల గ్రామం లోని రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని శిరీష మాట్లాడుతూ వరి పంట కోత అయిన తర్వాత వరి రైతులు వరి కొయ్యలను పంట పొలాలలో కాల్చవద్దని రైతులకు సూచించారు. వరి కోయ్యలను కాల్చడం వలన నేలల్లో ఉండే సేంద్రీయ కార్బనం, పంట పెరుగుదలకు ఉపయోగపడే సూక్ష్మ జీవులు నశించడంతో పాటు పర్యావరణానికి నష్టం కలుగుతుందన్నారు. పంట అవశేషాలను, వరి కొయ్యలను కలియదున్ని సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వేయడం ద్వారా సేంద్రియ ఎరువు తయారై నేల సారావంతమవుతుందని, ఆదేవిధంగా నేల సారవంతం అవ్వటం వల్ల రైతులకు పంట దిగుబడి పెరుగుతుందని రైతులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ రైతులున్నారు.

వరి తేమ 14 శాతం ఉండాలి

నవతెలంగాణ-తిమ్మాజిపేట

వరి ధాన్యం తేమ 14శాతం ఉండాలని ఏపీఎం శ్రీహరి అన్నారు. మండలంలోని మరికల్ గ్రామంలో మంగళవారం వరి కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం శ్రీహరి వ్యవసాయ విస్తరణ అధికారి సాహితతో కలసి సందర్శించి ధాన్యాన్ని వరి తేమ శాతాన్ని పరిశీలించారు. వరి ధాన్యం తేమ శాతం 14 ఉండాలని, అలాగే దుమ్ము, ధూళి, రాళు లేకుండా వరిధాన్యాన్ని తీసుకోవాలని కమిటీ సభ్యులకు తెలిపారు. రైతులకు ఏ గ్రేడ్ వరి ధాన్యం రూ.2,320, సాధారణ రకం రూ.2,300, సన్న వడ్లకు బోనస్ క్వింటాలుకు రూ.500లు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సీసీలు తిరుపతమ్మ, వెంకటేశ్వరమ్మ, కొనుగోలు కమిటీ సభ్యులు వివోఏ, రైతులు వున్నారు.



విద్యార్థులకు రన్నింగ్ పోటీలు..



వెల్దండ : మండల కేంద్రంలోని మోడల్ కళాశాలలో క్లాస్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో మండల స్థాయి రన్నింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్, సీనియర్ విభాగాలలో రన్నింగ్ పోటీలు నిర్వహించి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్, క్లాస్‌మెంట్ క్లబ్ మెంబర్ రాఘవేందర్, పీజీటీ మల్లేష్, కళాశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్‌ల పంపిణీ

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్‌లను పీఆర్‌టీయూ టీఎస్ పెద్దకొత్తపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు బల్మోర్ రాంచందర్ రావు, మండల ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో అందజేశారు. పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు తన సొంత ఖర్చుతో వారికి అందజేసినందుకు నూతన ఉపాధ్యాయులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల సురేందర్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు సూర్య శ్రీనివాస్ గౌడ్, పత్రికా సంపాదక వర్గ సభ్యులు దొడ్ల సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బిచ్యా నాయక్, అనంత ప్రవీణ్ రెడ్డి, పరమేశ్వర్, నిరంజన్, కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి ప్రకాష్ రెడ్డి, శివుడు, ఉదయ భాస్కర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాబు రావు, రామకృష్ణ, లింగాల మండల అధ్యక్షులు పాండు, సాయిరాం, భారతి, నూతన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో సంఘం గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలి : సీఐటీయూ



నవతెలంగాణ-నారాయణపేట

ఆర్టీసీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆర్టీసీలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని సంఘం గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నారాయణపేట ఆర్టీసీ డిపో ముందు ప్లే కార్డ్స్‌లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.వెంకట్రామ రెడ్డి, బాల్‌రామ్ మాట్లాడుతూ ప్రజా పాలన అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీలో తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ పాలనలో కార్మికుల ప్రజాస్వామ్యపు హక్కులను కాల రాశారని, కార్మికుల న్యాయమైన ఉద్యమంపై ఉక్కుపాదం మోపారని విమర్శించారు. నిరంకుశ కేసీఆర్ పాలన అంతమై కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కార్మికుల హక్కులు కాపాడబడతాయని అనుకునప్పటికిని గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలనే అమలు చేస్తున్నారని విమర్శించారు. నిరంకుశ పాలనతో నియంతలా వ్యవహరించే పాలకుడైన ఎవ్వరైనా ఓటమిని మూట కట్టుకొని తిరుగడమేనన్నారు. రేవంత్ రెడ్డి పరిపాలన ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జరుగుతున్నా ప్రజా పాలన విజయోత్సవ సభలకు అర్థం లేదన్నారు. ఇకనైనా ఆర్టీసీ కార్మికుల పని భారాన్ని తగ్గించాలని, కార్మికులపై వేధింపులు ఆపాలని, క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలి. బస్సుల సంఖ్యను పెంచాలని, పీఎఫ్, ఎస్ఆర్‌బీఎస్, ఎస్‌బీ ట్రస్ట్‌లకు కార్మిక సంఘాల భాగస్వామ్యంతో బోర్డు ఆఫ్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బొమ్మన్ పాడ్ బలరాం, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

లక్ష దీపోత్సవం, జ్వాలాతోరణం



నవతెలంగాణ-మక్తల్

మక్తల్ పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని ప్రతిరోజు ఆలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆకాశ దీపము, లక్ష దీపోత్సవం, జ్వాలా తోరణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులు కార్తీకదీపం వెలిగించి తమ కోరికలను కోరుకున్నారు. ప్రతిరోజు ఆలయంలో జ్యోతిర్లింగాల దర్శనం, ఆలయ ప్రాంగణం మొత్తం రంగురంగుల ముగ్గులతో, శివుని ఆకారంలో ముగ్గు అందరిని అలరించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా, కట్టా సురేష్, మనసాని వెంకటేష్, బోరీసెట్టీ భాస్కర్, మహిళా సంఘం అధ్యక్షురాలు మనసాని సరళ, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరబాయ్, కొత్త విజయలక్ష్మి, కట్ట ఉషారాణి, బోరిసెట్టి పద్మ సుజాత, పల్లవి, రేఖ, సుష్మ ప్రసన్న, జ్యోతి, త్రివేణి, ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రైలు ప్రయాణం చేస్తూ గుండెపోటుతో వ్యక్తి మృతి



నవతెలంగాణ-క్రిష్ణా

రైలు ప్రయాణం చేస్తూ గుండెపోటుతో నారాయణ జిల్లా కృష్ణ మండలం పరిధిలోని తంగడిగి గ్రామానికి చెందిన కుర్వ మైలారీ (40) అనే వ్యక్తి సోమవారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు అంజమ్మ తెలిపిన వివరాలు ప్రకారం సోమవారం కృష్ణ రైల్వే స్టేషన్ నుంచి సాయంత్రం మెయిల్ ముంబయ్ ఎక్స్‌ప్రెస్ ఎక్కి ముంబాయికి ప్రయాణిస్తుండగా మహారాష్ట్రలోని అక్కల్ కోట్ రైల్వే స్టేషన్‌లో ఎకాఎకి గుండె పోటు రావడంతో మైలారి మృతి చెందాడు. సాటి ప్రయాణికులు రైల్వే జీఆర్పీ పోలీసులు సమాచారం అందించారు. దీంతో పోలీసులు కుటుంబ సభ్యులు సమాచారం అందించారు. భార్య అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం నిర్వహించి మృతదేహం కుటుంబ సభ్యులు అందించారు. మృతి చెందిన వ్యక్తి భార్య, ఇద్దరు సంతానం ఉందన్నారు. దీంతో రోదనలు మధ్య సాయంత్రం తంగడిగి గ్రామంలో ఖనానం చేశారు.

పాఠశాల పక్కన దర్శనమిస్తున్న మురికి నీరు



నవతెలంగాణ-ఊట్కూర్

మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వైద్య సబ్ సెంటర్ సమీపంలో ఉన్న పశువుల తొట్టి దగ్గర మురికి నీరు చేరి దుర్వాసన వెదజల్లుందని ప్రజలు పేర్కొంటున్నారు. దీనితోపాటు నిలువ ఉన్న మురికి నీటిలో పందులు సంచరిస్తున్నాయి. దోమలు పెరిగిపోతున్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నెలల తరబడి ఇదే పరిస్థితి నెలకొన్న ఎవరు పట్టించుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారులు గ్రామంలో వచ్చేటప్పుడు ముందుగా పాఠశాల పక్కన పశువుల నీటి తొట్టి దగ్గర నిల్వ ఉన్న మురికి నీరు దర్శనమిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురికి నీరు నిల్వ లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

వరుసగా నిలబడ్డ పత్తి వాహనాలు



నవతెలంగాణ-ఊట్కూర్

పత్తి అమ్మడానికి మక్తల్ నారాయణపేట ప్రధాన రహదారి పక్కన వందలాది వాహనాలు వరుసగా నిలబడిన సంఘటన మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామ గేట్ సమీపంలో ఉన్న పత్తి మిల్ దగ్గర మంగళవారం చూడు చేసుకున్నది. పత్తిమిల్లు దగ్గర నుండి నారాయణపేటకు వెళ్లే ప్రధాన రహదారికి దాదాపు కిలోమీటర్ దూరం వరకు పత్తితో నిండిన ఆటోలు, ట్రాక్టర్లు, బోలోరో వాహనాలు నిలబడ్డాయి. పత్తి మిల్లులో సీసీఐ కేంద్రం ఏర్పాటు చేశారు. వాటిలో పత్తిని అమ్ముకోవాలని పత్తిసాగు అయిన పత్తి రైతులు ట్రాక్టర్, ఆటో తదితర వాహనాలలో పత్తిని తీసుకువచ్చారు. సీసీఐ కేంద్రంలో క్వింటల్ పత్తికి మంగళవారం రూ. 7,400లు పలికినట్లు రైతులు పేర్కొన్నారు.

చెక్‌పోస్ట్‌ల వద్ద అప్రమత్తంగా ఉండాలి : సీఐ శివశంకర్



నవతెలంగాణ-నారాయణపేట

నారాయణపేట మండల పరిధిలోని జలాల్ పూర్ చెక్ పోస్ట్‌ను సీఐ శివ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖరీఫ్ సీజన్‌లో కొనుగోలులో వరిధాన్యాన్ని కర్ణాటక రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్రానికి, నారాయణపేట జిల్లాలోకి రాకుండా నివారించేందుకు నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జలాల్‌పూర్ చెక్‌పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని సీఐ తెలిపారు. కర్ణాటక రాష్ట్రం నుంచి జిల్లా కేంద్రానికి వరిధాన్యం రాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెక్‌పోస్టు దగ్గరనే ఉండి పోలీస్ అధికారులు, సిబ్బంది, రెవెన్యూ అధికారి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెక్‌పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వాహనాలకు సంబంధించిన నెంబర్లను రికార్డులో నమోదు చేయాలని సూచించారు. చెక్‌పోస్ట్ దగ్గర ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. 24గంటలు డ్యూటీలో ఉండే పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు, తదితరులు ఉన్నారు.

ప్రజా విజయోత్సవాలు విజయవంతం చేయాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్





నవతెలంగాణ-నారాయణపేట

రాష్ట్రంలో ప్రజా పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంజనా గార్డెన్స్‌లో ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై రూపొందించిన సంగీత, నాటక, నృత్య, స్కిట్‌ను ప్రదర్శించనున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్షించారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అంజనా గార్డెన్స్‌లో వేదిక, సౌండ్ అండ్ లైటింగ్, కళాకారులకు బస, భోజన వసతి ఏర్పాటు చేయాలని, కార్యక్రమానికి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఈ నెల 19 నుంచి డిసెంబర్ 7 వరకు ప్రజా పాలన కళాయాత్ర చేపట్టాలని ప్రభుత్వం సంకల్పించిం దన్నారు. ప్రతి రోజూ జిల్లాలో 3 గ్రామాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలు, ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. మండలా లు, గ్రామాల్లో కళాకారులు పర్యటించే సమయంలో ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా ఏర్పాట్లు చేయాలని డీపీఓను ఆదేశించారు. ఈ సమావేశం లో కలెక్టరేట్ ఏఓ జయసుధ, డీపీఆర్ఓ ఎంఏ.రషీద్, డీఆర్‌డీఓ మొగులప్ప, డీఎస్పీ నల్లపు లింగయ్య, డీపీఓ కృష్ణ, సీపీఓ యోగానంద్, డీఈఓ అబ్దుల్ ఘని, డీఎంహెచ్ఓ డాక్టర్ కే.సౌభాగ్య లక్ష్మి, డీజీసీడీఓ పద్మ నళిని, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పాలన కళాయాత్ర ప్రారంభం

ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారుల ఫ్లెక్సీ బ్యానర్లతో సిద్ధం చేసిన వాహనాన్ని కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం ప్రారంభించారు. ప్రజా విజయోత్సవాలు ఈ నెల 19 నుంచి డిసెంబర్ 7 వరకు పేట జిల్లాలోని నారాయణపేట, మక్తల్, కోస్గి, మున్సిపాలిటీలు, 13 మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళా శక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై ప్రచారం చేయనున్నారు. అన్ని మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో, ప్రతి మండలం నుంచి మూడు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎంఏ.రషీద్, ఈడీఎస్‌సీ కార్పొరేషన్ ఖలీల్, తెలంగాణ సాంస్కృతిక కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

పేటను మాదక ద్రవ్యాలు లేని జిల్లాగా మార్చాలి : కలెక్టర్



జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేసి నారాయణపేటను మాదకద్రవ్యాలు లేని జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో రెగ్యులర్‌గా ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు నిర్వహించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

అయితే జిల్లాలో మూడు డ్రగ్స్ కేసులు నమోదు కాగా వాటిలో ఒకటి మద్దూరులో, ఇంకో రెండు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వలస కార్మికులపై నమోదు అయినట్లు డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం, ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, కలెక్టరేట్ ఏవో జయసుధ, డీఆర్డీఓ మొగులప్ప, డీఎంహెచ్ఓ డాక్టర్ కే.సౌభాగ్య లక్ష్మి, ఎక్సైజ్ అధికారి అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వరి కొయ్యలు కాలిస్తే అనర్థం

- సహాయ వ్యవసాయ సంచాలకులు సంగీతలక్ష్మి





నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

వరి కొయ్యలు కాల్చడం ద్వారా తీవ్రమైన కాలుష్యం వెదజల్లడం జరుగుతుందని సహాయ వ్యవసాయ సంచాలకులు సంగీతలక్ష్మి అన్నారు. మంగళవారం చెనుగొనిపల్లి రైతు వేదికలో రైతులకు వరి కోయ్యాలను కాల్చడం వల్ల వచ్చే అనర్థాలను సహాయ వ్యవసాయ సంచాలకులు సంగీత లక్ష్మి రైతులకు వివరించారు. వరి కొయ్యలు కాల్చి వేయడం వల్ల వాయు కాలుష్యం వెదజల్లి గాలిలో విషవాయువులు విరజింపడం వల్ల ఆస్తమా, శ్వాసకోష రోగాలు, క్యాన్సర్ వంటి భయంకరమైన రోగాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. వరి కొయ్యలు కాల్చకుండా ఎస్-ఎస్‌పీ 50 కేజీలు, యూరియా 20 కిలోలు వెదజల్లి 20 రోజుల తర్వాత కలియదున్నాలన్నారు. దీనివలన నేలలో పోషకాలు పెరిగి పంటకు అందుతాయన్నారు. అలాగే భూమి గుల్లబారి పంటకు మేలు చేసే వానపాములు పెరుగుతాయన్నారు. అనంతరం గద్వాల మండలంలోని ఎరువుల డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎంఆర్పి ధరలకే ఎరువులు అమ్మాలని, తగినంత నిలువలు ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారి ప్రతాప్, రైతులు డీలర్లు పాల్గొన్నారు.

గట్టు : మండలం లోని గొర్లఖన్దొడ్డి గ్రామంలో వరి కొయ్యల అవ శేషాలను కుళ్లింపజేసే (డీకంపోజ్) తయారీపై మండల వ్యవసాయ అధికారి హనుమంత్ రెడ్డి మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. వరికొయ్యల అవశేషాలను కుళ్లింపజేయడానికి ఎస్ఏ(సిం గిల్ సూపర్ ఫాస్ఫేట్‌ను ఎకరానికి 50కిలోల ఎస్ఎస్పీ, 10-15 కిలోల యూరియా వరి కొయ్యల అవశేషాలపై చల్లాలని, నీరు తడి ద్వారా డీకంపోజింగ్ వేగవంతం చేయాలన్నారు. వరి అవశేషాలను రోటా మేటర్ ద్వారా మట్టిలో కలియదున్ని పోషకాలను విడుదల చేయాలని తెలిపారు. 20-30 రోజుల్లో కొయ్యలు అవశేషాలు పూర్తిగా కుళ్లిపోతాయని ఆయన తెలిపారు. ఫాస్పరస్, సల్ఫర్ పంటలకు ఉపయోగకరంగా మారుతాయని పోషకాలను అందుబాటులోకి తీసుకువస్తాయన్నారు. మట్టిలో జీవనత్వం పెరిగి ఉత్పాదకత మెరుగవుతుందని రసాయన ఎరువుల అవసరం తగ్గుతుందని ఖర్చు తగ్గుతుందని పంటల అవశేషాల దహనాన్ని తగ్గించడం ద్వారా వాయుకాలుష్యం తగ్గుతుందని రైతులకు వివరించారు. పంట అవశేషాలను కాల్చకూడదని ఎస్ఎస్‌పీ, యూరియా ఉపయోగించి డీకంపోజ్ చేసుకోవాలని, ఇవి మట్టిని పుష్కలంగా చేస్తుందని తద్వారా పర్యావరణాన్ని కాపాడకోవచ్చని, భవిష్యత్తు పంటల దిగుబడిని పెంచుతుందని పలు సూచనలు సూచించారు.

పారా మెడికల్ డిప్లమా కోర్సుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నారాయణపేట

నారాయణపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో 2 సంవత్సరాల పారామెడికల్ డిప్లొమా కోర్సు కోసం 2024-25 సంవత్సరానికి ఇంటర్ పాసైన అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంకిషన్ కోరారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగే అడ్మిషన్‌ల కోసం విద్యార్థులు నేరుగా తమ దరఖాస్తులను తేదీ.15-11-2024 నుంచి 21-11-2024 వరకు ఉదయం 10గంటల నుంచి 3గంటల వరకు, దరఖాస్తు నమూనా వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొని పూర్తి చేసిన దరఖాస్తులు, జిరాక్స్ సర్టిఫికెట్లుతో అప్పక్‌పల్లి గ్రామం దగ్గర ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నారాయణపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో 2 సంవత్సరాల పారామెడికల్ డిప్లొమా కోర్సు కోసం డయాలసిస్ 30, ఈసీజీ 30 సీట్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. నోటిఫికేషన్ www.gmcnarayanpet.org ?? https://narayanpet.telangana.gov.in సంప్రదించాలని ఆయన తెలిపారు.

కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించాలి



క్రిష్ణా : కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి రైతులకు సూచించారు. మండలంలోని గుడేబల్లూర్ గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం ద్వారా ఇంతవరకు కొనుగోలు చేసిన ధాన్యం, మిల్లులకు పంపిన లోడింగ్ వివరాలను, కాంటలను తేమకొలిచే పరికరలను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏ ర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని కొనుగోలు కేంద్రంలోని రైతులు ధాన్యాలను విక్రయించాలన్నారు. కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం తూకంలో తేడా రాకుండా చూడాలని సెంటర్ నిర్వాహకులకు చైర్మన్ వెంకట్ రెడ్డి సూచించారు.

వ్యవసాయ కూలీలకు జీవన భృతిఇవ్వాలి



నవతెలంగాణ-ఊట్కూర్

వ్యవసాయ కూలీలకు జీవన వృత్తి ఏడాది రూ.24వేలు ఇవ్వాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కనక రాయుడు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్నపర్ల గ్రామంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు జీవిత బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు భాగంగా వ్యవసాయ కూలీలకు జీవన భృతిగా ఏడాదికి రూ.12వేలు ఇస్తామని హామీ ఇచ్చి పది నెలలు గడుపుతున్నా ఇప్పటివరకు అమలు చేయడం లేదని ఆరోపించారు. చేనేత, గీత, బీడీ తదితర వారికి ఇస్తున్న ప్రకారం వ్యవసాయ కూలీలకు నెలకు రెండు వేలు ప్రకారంగా వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.24వేలు జీవన వృత్తి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 25న మండల కేంద్రమైన ఊట్కూర్‌లో నిర్వహించే ధర్నా కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంజప్ప, లింగప్ప పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆర్ఎంపీ డాక్టర్ కాలుకు గాయాలు



నవతెలంగాణ-మల్దకల్

మండలం పెద్దపల్లి శివారులో గద్వాల్ నుంచి కిష్టాపురంకు బయలుదేరిన బులోరా వాహనం డ్రైవర్ పాండు రంగస్వామి ఉదయం 7:30గంటల సమయం లో కుర్వపల్లి నుంచి పెద్దపల్లి మధ్యలో ఉన్న తగ్గుదలలో బొలెరో వాహనం వెళ్తుండగా, గద్వాల నుండి అమరవాయికి బయలుదేరిన ఆర్ఎంపీ డాక్టర్ వడ్ల విజయ్ కుమార్ వెనుక భాగంలో నుండి వెళుతుండగా, బొలెరో వాహనం డ్రైవర్ పాండురంగ స్వామి తన ఆటోను ఆకస్మాత్తుగా కటింగ్ కొట్టడంతో, వెనుక భాగం నుంచి బైక్‌పై ప్రయాణిస్తున్న ఆర్ఎంపీ డాక్టర్.వడ్ల విజయ్ కుమార్ బొలెరో వాహనం బైక్‌పై ప్రయాణిస్తున్న ఆర్ఎంపీ డాక్టర్ వడ్ల విజయ్ కుమార్‌కు తగలడంతో ఎడమ కాలికి తీవ్ర ఫ్యాక్చర్ అయ్యింది. ఘటన స్థలంలో చూసిన స్థానికులు గద్వాల ఏరియా ఆస్పత్రి తరలించగా, అత్యవసర చికిత్స నిమిత్తమై ఏరియా ఆస్పత్రి డాక్టర్లు, కర్నూల్‌కు తీసుకెళ్లాలని సూచించడంతో వడ్ల విజయ్ కుమార్ బంధువులు కర్నూల్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించినట్లు తెలిపారు. వడ్ల విజయ్ కుమార్ కాలికి సంబంధించిన ఆపరేషన్ కై మూడు లక్షలు అవసర మవుతుందని బంధువులు తెలిపారు. జరిగిన సంఘటనపై ఆర్ఎంపీ డాక్టర్ వడ్ల విజయకుమార్ బంధువులు గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో బొలెరో వాహనం డ్రైవర్ పాండురంగ స్వామిపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతంలో కూడా కురవపల్లి, పెద్దపల్లి మధ్యలో చాలా ప్రమాదాలు జరిగాయని ఇప్పటికైనా ఆర్ అండ్ బీ అధికారులు గుంతలుగా ఉన్న స్థలంలో శాశ్వతంగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆర్ఎంపీ డాక్టర్ విజయకుమార్ బంధువులు తెలిపారు

విభజన, విద్వేష.. రాజకీయాలను వ్యతిరేకించండి

• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఈశాన్య రాష్ట్రాలలో బీజేపీ తమ రాజకీయ ప్రయో జనాల కోసం, ప్రజల మధ్య విద్వేష రాజకీ యాలను సృష్టిస్తున్నారని, ఈ విధానాలను ప్రజలు వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో రేపల్లె దేవదాసు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నికలు జరుగుతున్న ఈశాన్య రాష్ట్రాలలో అధికారంలోకి రావడం కోసం ఎన్ఆర్‌సీ సీఏఏ వంటి అంశాలు ముందుకు తెస్తూ ప్రజల మధ్య విభజన రాజకీయాలను పెంచి దేశప్రతిష్టను దిగజారుస్తున్నదని విమర్శించారు. బీజే పీ ఉన్మాద రాజకీయాలు అర్థం చేసుకుని బీజేపీని ఓడించాలన్నారు. చట్టబద్ధ, రాజ్యాంగబద్ధ పద వులకు సైతం విలువలు ఇవ్వకుండా ప్రజల మధ్యన విభజన రాజకీయాలు సృష్టిస్తున్న బీజేపీని ప్రజలు వ్యతిరేకించాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా కాలయాపన చేయడం సరైనది కాదన్నారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నాయకులు సైతం హామీల అమలుపై ప్రశ్నించకుండా వ్యక్తిగత దూషణలు తిట్ల పురాణం అందుకుంటున్నారని, దీంతో కీలకమైన ప్రజా సమస్యలు పక్కకు వెళుతున్నాయని విమర్శించారు. ధాన్యం పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వేగ వంతం చేయకపోవడంతో రైతన్నలు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారని, అకాల వర్షాలు ప్రకృతి విపత్తుల వల్ల ధాన్యం పత్తి తడిస్తే మళ్లీ అధికార యంత్రాంగం తేమ పేరుతో రైతులను నిలువు దోపిడీ చేస్తారని అన్నారు. జిల్లాలో నెట్టెం పాడు పనులు 90 శాతం పూర్తయ్యాయని, పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి సాగు భూములకు నీరందించాలని డిమాండ్ చేశారు. జిల్లాకు అన్ని విభాగాలకు పూర్తి స్థాయిలో అధికార యంత్రాంగం నియమించక పోవడంతో ప్రజలు అందించే ఫిర్యాదులను పరిష్కరించడం లేదని , వెంటనే జిల్లాలోని అన్ని విభాగాలకు పూర్తి స్థాయిలో అధికార యంత్రాంగం నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవీ రమణ, జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులు జీ.రాజు , వీ.వీ నరసింహ , పరంజ్యోతి , ఈదన్న , రమేష్, ఉప్పేర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలను పరిష్కరించాలి : బీఎస్పీ



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలో నెలకొన్న స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ఉల్లిగడ్డల గోవిందు, ప్రధాన కార్యదర్శి రామ్ పోగు నరేష్ కుమార్‌లు కోరారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ మహమ్మద్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. మండల కేంద్రంలో అంతర్గత రహదారులు అధ్వనంగా ఉన్నాయని, రహదారులపై మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా ఇళ్లలోకి వస్తున్నాయని విన్నవించారు. ఫలితంగా వ్యాధులు వ్యాపిస్తునాయని పేర్కొన్నారు. పలు కాలనీలో విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు వేలాడుతూ ఉన్నాయని, దీంతో గాలులు విచ్చినప్పుడు ప్రమాదలు జరిగే అవకాశలు ఉన్నాయని పేర్కొన్నారు. సమస్యలపై పలుమార్లు పంచాయతీ కార్యదర్శికి సమస్యలు చూపిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు. అంతర్గత రహదారులపై గుంతలు పూడ్చి మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రమాదాలు జరుగకుండా ముందే విద్యుత్ తీగలపై వేలాడుతున్న చెట్ల కొమ్మలను తొలగించాలని అన్నారు. దోమలను నివారించడానికి తగిన చర్యలు తీసుకొవాలని కోరారు.

వైద్య శిబిరం విజయవంతం



నవతెలంగాణ - గట్టు

భవిష్య భారత్ అనే ఎల్ టీ ఐ మిలిటరీ ఫౌండేషన్ వారి సహకారంతో పెంచికలపాడు , తుమ్మల చెరువు గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. డాక్టర్ మురళీదార్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజలకు హెల్త్ చెకప్ చేసి అవసరమైన వారికి మెడిసిన్ అందజేశారు. ప్రజలకు బీ.పీ, షుగర్ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ జిలాని, స్టాఫ్ నర్సు రాగిణి, హాలింపాషా, ఆశ కార్యకర్త పద్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

• బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం అయిజ మండల కేంద్రంలో బీ ఆర్ ఎస్ వీ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయడంలో కాంగ్రెస్ మాట తప్పిందని అన్నారు. డిగ్రీ కాలేజీల యాజ మాన్యలు నిరవధిక బంద్‌కు పిలుపునివ్వడం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కి సిగ్గుచేటన్నారు. పాలన చేతకాక విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వక ప్రైవేట్ కాలేజీల యజమాన్యంను రోడ్డుమీదికి తీసుకొచ్చిన రేవంత్‌రెడ్డికి ముఖ్య మంత్రి హోదాలో కొనసాగే నైతిక హక్కు లేదన్నారు. ఢిల్లీకి మూటలు ఆపి, ప్రైవేటు కాలేజీల విద్యార్థులకు తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నుంచి మళ్లీ డిగ్రీ కళాశాల యజ మా న్యాలు బంద్ నిర్వహిస్తామని పరీక్షలు బహిష్కరిస్తామని ప్రకటించడంతో.. విద్యా ర్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణ మే స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు మత్తాలి, టౌన్ ప్రెసిడెంట్ మాల వీరేష్, రాజు, సూర్యతేజ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని పాల్వాయి పరిషత్ ప్రాథమిక , ఉన్నత పాఠశాలను ఎంఈఓ సురేష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం ప్రార్థనా సమయానికి చేరుకొని తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధనను విద్యార్థుల అభ్యాసనా భివృద్ధిని పరిశీలించారు. గ్రంథాలయాల పీరియడ్‌ను ఏర్పాటు చేసి విద్యార్థు లలో పఠనాభివృద్ధి పెంచాలని సూచించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని ఆదేశించారు.

రేపు దివ్యాంగులకు క్రీడా పోటీలు

• మహిళా శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ అధికారి సుధారాణి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

డిసెంబర్ 3 న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని దివ్యాంగులకు గద్వాల జిల్లాలోని ఇండోర్ స్టేడియం చింతలపేటలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ అధికారి సుధారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడా పోటీలు ఈ నెల 22న ఉదయం 9:00 గంటలకు దివ్యాంగుల జూనియర్స్ (10- 17 సం.) బాల బాలికలు, సీనియర్ (18-35 సం.) స్త్రీ పురుషులకు వేరువేరుగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొనే దివ్యాంగులు పుట్టిన తేదీ నిర్ధారణ ధ్రువీకరణ కోసం ఏదైనా ఒక ఐడీ కార్డు, ఆధార్, సదరం స్టడీ సర్టిఫికెట్ తీసుకొని రావాలని పేర్కొన్నారు. పరుగు పందెంలో పాల్గొనేవారు ఎవరి ట్రై సైకిల్ వారే తెచ్చుకోవాలని సూచించారు. జిల్లాలోని శారీరక, అంధ, బధిర, మనసిక దివ్యాంగులు, దివ్యాంగుల సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాయాలని కోరారు.

రైతులకు ఇబ్బంది లేకుండా.. టోకెన్లు జారీ చేయండి

• కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పత్తి కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా టోకెన్లు జారీ చేయాలని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం ఉండవల్లి శివారులోని వరసిద్ధి వినాయక పత్తి మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మిల్లులో రైతులు తెచ్చిన పత్తి నాణ్యతను పరిశీలించారు. ప్రత్యేకంగా పత్తి తేమ శాతాన్ని తేమమీటర్ ద్వారా తనిఖీ చేశారు. రైతులు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కొనుగోలు కేంద్రాలకు పత్తిని ఆరబెట్టి తీసుకొని వస్తే గిట్టుబాటు ధర లభిస్తుంది అన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ పెరగకుండా రైతులకు టోకెన్లు జారీ చేయాలని, టోకెన్‌లో సూచించిన విధంగా ఆయా తేదీలలో మాత్రమే రైతులు మిల్లులోకి అనుమతించి కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి వారం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసి, సేకరించిన ప్రతి వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అలాగే రైతుల వివరాలు తెలిపే చార్ట్ సిద్ధం చేయాలని, అందులో రైతుల సంఖ్య, వారు కలిగి ఉన్న పత్తి పరిమాణం, రైతు పేరు, ఫోన్ నంబర్, ఎకరాల సంఖ్య, మిల్లుకు తీసుకువచ్చే పత్తి పరిమాణం వంటి వివరాలు ఉండాలి వ్యవసాయ అధికారులకు ఆదేశించారు. ఈ జాబితాను మార్కెటింగ్ అధికారి, పోలీసు శాఖ, సీసీఐ అధికారులకు, మిల్లర్లకు అందజేయాలని, జాబితాలో ఉన్న వివరాల ఆధారంగా మాత్రమే రైతులను మిల్లులోకి అనుమతించాలని అన్నారు. ప్రతి రైతును ఒక రోజు ముందు ఫోన్ ద్వారా సంప్రదించి, వారి పత్తిని మిల్లుకు తీసుకొని రావలసిందిగా తెలియజేయాలని అన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి పత్తి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, సీ.సి.ఐ. ప్రతినిధి రాహుల్, సంబంధిత అధికారులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

త్వరగా సమగ్ర సర్వే పూర్తి చేయాలి : కలెక్టర్





నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా జిల్లాలోని అన్ని మండ లాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సి పల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఈ నెల 23వ తేదీలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వేలో ఇప్పటికే ఎంత వరకు పని పూర్తయిందీ, ఇంకా ఎన్ని గృహాల జాబితా మిగిలి ఉందనే అంశంపై నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. పెరిగిన గృహాల జాబితాను ప్రత్యేక అధికారులు పరిశీలించి, వాటి వివరాలను సక్రమంగా నమోదు చేయాలని అన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించి, వారి పనిని సూపర్‌వైజర్లు పర్యవేక్షించాలని అన్నారు. అవసరమైన కంప్యూటర్లు, ట్యాబ్లు, ల్యాప్‌టాప్‌లు వంటి వసతులను ఎంపీడీవోలు, తహసీల్దార్లు సమకూర్చాలని సూచించారు. సర్వే డేటాలో ఎలాంటి పొరపాట్లు దొర్లకొండ ఒకే మెయిల్ ఐడీ ద్వారా డేటా నమోదు చేయాలని అన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లను సమన్వయం చేసి సర్వేను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేలో ఖచ్చితత్వం, వే గం పాటించి అన్ని వివరాలను సేకరించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం ప్రపంచ మరుగు దొడ్ల దినోత్సవం పోస్టరు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగా రావు,జెడ్పీ సీఈవో కాంతమ్మ, జిల్లా పంచాయతీ అధికారి శ్యామ్ సుందర్, అన్ని మండలాల తహసీల్దార్లు,ఎంపీడీఓలు, ఎం.పీ.ఓలు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజాపాలన కళాయాత్ర వాహనం ప్రారంభం..

ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలు సందర్భంగా ప్రజా పాలన కళయాత్ర వాహనంను కలెక్టర్ బీ. ఎం.సంతోష్ జెండా ఊపి ప్రారంభించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో కళయాత్ర వాహనంను ప్రారంభించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడీ ఏడాది పూర్తి అయినందున ఈ నెల 19 నుంచి డిసెంబర్ 7 వరకు 19 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేసిందని, అందులో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలలో మహిళలకు ఆర్టీసీలో ఫ్రీ బస్సు ప్రయాణం, రూ.500లకు సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరా మహిళా శక్తి, 50వేల ఉద్యోగాలు, వ్యవసాయ రుణమాఫీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, పథకాలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలలో చైతన్య పరిచేలా కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను జిల్లా వ్యాప్తంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో పెద్ద ఎత్తున ప్రదర్శనలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగరావు ,ఏవో వీరభద్రప్ప, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, క్రీడాల అధికారి బీ. ఎస్ ఆనంద్, గద్వాల్ తహసీల్దార్ మల్లికార్జున్, జెడ్పీసీఈఓ కాంతమ్మ, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి

• సీఐటీయూ జిల్లా కార్యదర్శి నరసింహ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడం పాలకుల బిక్షకాదని దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కు అని తక్షణమే ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించి కార్మిక వర్గ హక్కులను పునరుద్ధరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీ.వీ నరసింహ డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. జిల్లా కేంద్రంలోని డిపో మేనేజర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు విధించి గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహించకుండా అడ్డుకున్నదని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆర్టీసీలో యూనియన్ కార్యకలపాలకు అనుమతిని ఇస్తామని, కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు హామీ ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చి 11 నెలలు పూర్తయిన ఇంతవరకు హామీని అమలు చేయలేదని విమర్శించారు. గుర్తింపు సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా గతంలో నియమించిన వెల్ఫేర్ కమిటీలను కొత్త వారితో నియమించాలని, ఆర్టీసీని ఆదేశించిందని విమర్శించారు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు రవాణా శాఖ మంత్రి గాని ఆర్టీసీ యాజమాన్యం కానీ కార్మిక సంఘాలతో సమావేశం నిర్వహించకుండా ఉండడం ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిదర్శమని అన్నారు. యూనియన్ల కార్యకలాపాలపై ఆంక్షలు విధించడం కార్మికుల గొంతు నొక్కడం ప్రజాస్వామ్య విరుద్ధమని , గత ప్రభుత్వం అనుసరించిన కార్మిక వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తూ ప్రజాతంత్ర హక్కులను కాల రాస్తుందన్నారు. పనిగంటలు, పని వేళలు, పని భారాలు కార్మికులపై విపరీతంగా పెంచి కార్మి కులను వేధిస్తున్నారని, సిబ్బంది సరిపోను లేరని ఆఫ్ క్యాన్సిల్ డ్యూటీ చేయాలని ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా డ్యూటీ అయిపోయిన తర్వా త కూడా మరో ట్రిప్ వేయమని ఒత్తిడీ చేస్తున్నారని, మహిళలను కూడా మినహాయించకుండా వేధిస్తున్నారన్నారు. పీఎఫ్ ఎస్ఆర్ బీఎస్ ఎస్ బీటీ ట్రస్టులకు కార్మిక సంఘాల భాగస్వామ్యంతో బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ ఏర్పాటు చేయాలని, క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీకి ఎన్నికల నిర్వహించేందుకు సహకరించాలని, ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని ప్రజాతంత్ర హక్కులను పునరుద్ధరించి కార్మికులపై వేధింపులను ఆపాలని, ప్రజా అవసరాల మేరకు బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, నాయకులు జయన్న, లక్ష్మన్న , యు. నరసింహ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పోటీలు



నవ తెలంగాణ - అలంపూర్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో బాలోత్సవం పిల్లల పండుగ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహిస్తున్నారు. అలంపూర్ మండల స్థాయి పోటీలను కొనసాగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం మొదటి రోజు చిత్రలేఖనం పోటీలను ప్రభుత్వ ఉన్నత పాఠశాల (న్యూ ప్లాట్స్) లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థుల్లో సృజనాత్మకతను, ఆలోచన విధానాన్ని పెంచేందుకు ప్రతిభా పోటీలు ఉపయోగపడతాయని అన్నారు. ఒక సన్నివేశాన్ని లేదా ఒక అంశాన్ని ఆలోచించి పేపర్ లో దృశ్య రూపంలోకి తీసుకువచ్చే నైపుణ్యం చిత్రలేఖనం ద్వారా ఉపయోగపడుతుందన్నారు. 20వ తేదీ వ్యాస రచన పోటీలు, 21వ తేదీ ఉపన్యాస పోటీలు, 22వ తేదీ పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 56 మంది విద్యార్థులు చిత్రలేఖనం పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజారెడ్డి, చిన్న మద్దిలేటి, సాయి ప్రసాద్, గుప్తా, దీప, మౌనిక, భరత్, పార్వతమ్మ, రాజశేఖర్ లక్ష్మీకాంత్, సోమన్న ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు అలీ అక్బర్, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పలకల పంపిణీ



నవ తెలంగాణ - గట్టు

మండలంలోని బల్గేర గ్రామంలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాల్లోని 150 మంది చిన్నారులకు అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి , అలివేలమ్మ, కవిత, శోభ , జి. రామకృష్ణ నాయుడుని తమ పిల్ల లకు పలకలు కావాలని కోరారు. అనంతరం ఆయన స్పందించి పిల్ల లకు మంగళవారం పలకలు, బలపాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు పలకలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంకా ఏమైనా కావాలని ఉంటే అడగాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రధానో పాధ్యాయురాలు దినవతి, అంగన్‌వాడీ టీచర్లు, యువకులు, కుర్వ ఉరుకుందు, కే.బీ రామకృష్ణ, యువత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత శిక్షణ

• జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖ అధికారి రమేష్‌బాబు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

విదేశాలలో ఉన్నత విద్యకు వెళ్లే విద్యార్థులకు IELTS,GRE,TOFEL వంటి అర్హత పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వను న్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి రమేష్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల, అర్హులైన మైనార్టీ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు ,జైన్, బుద్ధిష్ట్) విద్యార్థులు ఆన్‌లైన్ వెబ్‌సైట్ directormscccctelangana@gmail.com దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్ చేసిన తమ దరఖాస్తులతో పాటు ఎస్ ఎస్ సీ, ఇంటర్, డిగ్రీ మెమో, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోస్ (2) జతచేసి ఈ నెల 30వ తేదీ సాయంత్రం 4.00 గంటలలోపు తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్, థర్డ్ ఫ్లోర్, జామియా నిజామియా కాంప్లెక్స్, గన్‌ఫౌండరీ, అబిడ్స్, హైదరాబాద్ నందు సమర్పి ంచాలని పేర్కొన్నారు. మిగితా వివరాలకు ఫోన్ నెంబర్ 040-23236112 సంప్రదించాలని కోరారు.

రేపు వైద్య శిబిరం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఈ నెల 22న (గురువారం) చిన్నపిల్లల ,గుండె వ్యాధుల ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా వైద్యశాఖ అధికారి సిద్ధప్ప మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హృదయ ఫౌండేషన్ హైదరాబాద్ గద్వాల పట్టణంలోని దూద్ దవాఖానా (కేశమ్మ మెమోరియల్ ఆసుపత్రి) లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరం ఎన్ఎండీసీ (నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్) వారి సౌజన్యంతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో 0-16 సంవత్సరాల పిల్లలకు గుండె సంబంధ పరీక్షలు నిర్వహి ంచి అవసరమైన వారికి 2 D ECHO పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9121276741 పద్మాకర్ రావును సంప్రదించాలని కోరారు.

సీఎం సహాయనిధి చెక్కులందజేత



నవతెలంగాణ - గట్టు

సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలం, వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి గట్టు మండలానికి చెందిన 34 మంది లబ్ధిదారులకు 7 లక్షల 49 వేల 500 వందల రూపాయలు) మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ ఎంపీపీలు విజయ్, ప్రతాప్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, రామకృష్ణారెడ్డి, నాయకులు చక్రధర్ రావు రాధాకృష్ణరెడ్డి, ఆలూరు రామయ్యశెట్టి, రామకృష్ణ నాయుడు, మధు సూదన్ రెడ్డి, తిమ్మప్ప, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల.. ప్రధానోపాధ్యాయుల సమావేశం



నవతెలంగాణ - మల్దకల్

మండలకేంద్రంలోని విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎమ్మార్సీలో మండల ప్రైవేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమా వేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మండల విద్యాశాఖ అధికారి సురేష్ మాట్లాడుతూ పాఠశాలలో చదువు తున్న ప్రతి విద్యార్థి యూడీఐఎస్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని , అలాగే రిజిస్టర్లు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మా ర్సీ సిబ్బంది, సీసీఓ విజయకుమార్ , వెంకటేష్, ప్రైవేట్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు పాల్గొన్నారు.

స్కూటర్ డిక్కీలో దూరిన కట్ల పాము ప్రత్యక్షం



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పాము స్కూటర్ డిక్కీలోకి వచ్చి చేరితే ఎలా ఉంటుంది.. అమ్మో.. ఇంకేమైనా ఉందా.? పామును చూడగానే ప్రాణం ఆగిపోతుంది..ఏం చేయాలో.. ఎలా తప్పించుకోవాలో తెలియక కళ్ల ముందే నరకం కనిపిస్తోంది. ఎక్కడ కాటేస్తుందో అనే భయంతో వెళుతున్న బైకు లేదా స్కూటర్ను ఒక్కసారిగా వదిలేసి ప్రమాదాల బారిన పడుతున్నారు వాహనదారులు. ఇటీవలి కాలంలో స్కూటీలు, బైకులు,కార్లలో దూరిన పాములు భయ పెడుతున్నాయి. ఏ డిక్కీలో ఏ పాము ఉందో,ఎక్కడ దాక్కున్ని ఉంచి ఎప్పుడు కాటేస్తుందోననే భయంతో బిక్కుబిక్కుమంటూ వాహనాలను తీస్తున్నారు. పట్టణ, గ్రామాల శివారు ప్రాంతాల్లోని వాహనదారులు. తాజాగా అలాంటి ఘటనే ఒకటి జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జిల్లాలో చోటుచేసుకుంది. పార్కు చేసిన ఓ స్కూటీలో కట్ల పాము ప్రత్యక్షమైంది. దీంతో వాహనదారుడు భయభ్రాంతులకు గురైయాడు. స్థానికుల సాయంతో బండిలోనుంచి పామును బయటకు తీశారు.